
حضرت محمد (ص)
సహాబీయులు
షియా మరియు అహ్లె సున్నత్ దృష్టిలో
اقرا باسم ربک الذی خلق

# విషయ సూచిక

**సహాబియులు మూడు రకాలు** .....................................5

**రెండు నియమాలు**.......................................................9

**పరిశోధన మొదలు**....................................................10

1.సహాబీయులు మరియు హుదైబియహ్ సంధి.......10

2.సహాబీయులు మరియు గురువారం సంఘటన...16

3. సహాబీయులు మరియు ఒసామా సైన్యం .............25

# సహాబీయులు
# అహ్లె సున్నత్ మరియు షియాల దృష్టిలో

ఈ పరిశోధన వాస్తవానికి చేర్చేటువంటి పరిశోధనలలో ముఖ్యమైన పరిశోధన మరియు సహాబీయుల జీవితం, వాళ్ళ స్థితిగతులు, వాళ్ళ ప్రవర్తనములు మరియు వాళ్ళ విశ్వాసాలే ఈ పరిశోధన నిర్మాణానికి పునాది స్థితి. ఎందుకంటే ప్రతీ విషయంలో వాళ్ళే మూల కారకులు. వాళ్ళ నుండే మేము మన మతాన్ని మరియు అల్లాహ్ ఉపదేశాల వెలుగుని పొందాము.

పూర్వం కూడా ఉలమాలు ఈ సమస్య ప్రాముఖ్యతను గ్రహిస్తూ సహాబీయుల జీవిత చరిత్ర మరియు పద్ధతుల గురించి వివరిస్తూ ఎన్నో పుస్తకాలు వ్రాశారు. ఉదాహరణకి “ఉసుదుల్ గాబహ్ ఫీ తమీజిస్ సహాబహ్”, “అల్ ఇసాబతు ఫీ మారిఫతిస్ సహాబహ్” మరియు “మీజానుల్ ఏతెదాల్” మొ॥. ఇలాంటి మరెన్నో పుస్తకాలలో వాళ్ళ జీవితాన్ని తాత్త్విక విభజన చేసి వాళ్ళ గురించి పరిశోధించారు కాని ఈ పరిశోధనలన్నీ కేవలం అహ్లె సున్నత్ వల్ జమాఅత్ ఉద్దేశ దృష్టి ప్రకారంగా ఉన్నాయి.

ఇక్కడ అన్నింటి కన్న పెద్ద చిక్కేమిటంటే పూర్వ ఉలమాలు చరిత్రను, అహ్లెబైత్(అ.స) పట్ల శత్రుత్వం పై సుప్రసిద్ధము కలిగి ఉన్న అమవి మరియు అబ్బాసీ అధికారుల ఇష్టానుసారంగా రచించేవారు. అందు మూలంగా వీళ్ళ మాటలనే సత్యం అని అనుకోవడం మరియు కేవలం అహ్లెబైత్(అ.స)ను ఇష్టపడిన మరియు గౌరవించిన అపరాధానికి అధికారుల చేతులలో చంపబడ్డ, దేశ బహిష్కరింపబడ్డ, కష్టాలనుభవించబడ్డ వేరే ఉలమాల ప్రస్తావనలను, రచనలు ఏమాత్రం లెక్కచేయకపోవడం అన్యాయం. ఆ క్రూర మరియు పనికిరాని ప్రభుత్వాలకు వ్యతిరేకంగా విప్లవ పిలుపుని ఇచ్చింది కూడా వీళ్ళే.

ఈ సమస్యలన్నింటికి మూల కారకులు సహాబియులే. దైవప్రవక్త(స.అ) ప్రళయదినం వరకు సత్యమార్గం నుండి దూరం అవ్వకుండా వుండడానికి లేఖనం వ్రాయలని అనుకున్నప్పుడు విరోధానికి దిగిన వారూ వీళ్ళే. వాళ్ళ ఆ విరుద్ధమే ఇస్లాం ఇమ్మత్‌ను శ్రేష్ఠత్వం నుండి దూరం చేసి తప్పుడుమార్గ లోయలో నెట్టేసింది. దానికి ఫలితంగా ఈ మతవిభాగాలు, యుద్ధాలు, బలహీనత మరియు చివరికి వినాశము సార్వజనిక దృష్టికి వచ్చాయి.

ఈ సహాబియులే ఉత్తరాధికారం విషయంలో జగడం సృష్టించారు. ఆ తరువాత కొందరు అధికారం చేజిక్కించుకోవడంలో సాఫల్యులయ్యారు మరి కొందరు వాళ్ళకు వ్యతిరేకంగా నిలబడ్డారు. దాని ప్రతిఫలంగా ఉమ్మత్, ఇమామ్ అలీ(అ.స) గారి షియా మరియు మూఆవియా షియాలుగా రెండు భాగాలయ్యింది.

ఈ సహాబియులే ఖుర్ఆన్ మరియు సున్నత్‌ల వివరణలో భేదమును సృష్టించారు. ఆ తరువాతే మతాలని, తెగలని మరియు జాతులని వివిధ విభాగాలు ముందుకొచ్చాయి. ఈ ప్రభావంతోనే వేదాంతశాస్త్ర[1] విద్యాలయాలు,

1. ఇల్మె కలామ్.

ఆలోచన భేదాలు, వేరు వేరు ఫిలాసఫీలు వెలుగులోకి వచ్చాయి. రాజకీయ కారణాలు మరియు సింహాసనం పొందడమే వీటన్నీటికి మూలం.

నిజంచెప్పాలంటే ఈ సహాబియులు వుండకపోతే ముస్లిములలో ఎటువంటి విరుద్ధం గాని ఎటువంటి విభాగం గాని వుండేది కాదు. ఇప్పటి వరకు ఏ విభాగాలు అయ్యాయో లేదా ముందు ముందు అవుతాయో వీటన్నీటి కారణం ఆ సహాబియుల పట్ల అభిప్రాయభేదం వలనే లేకపోతే ముస్లిములందరి ప్రభువు ఒక్కడే, దైవప్రవక్త(స.అ) ఒక్కరే, నమాజు చదివే దిక్కు ఒక్కటే మరియు ఖుర్ఆన్ ఒక్కటే. ఈ విరుద్ధాలా పరంపర, దైవప్రవక్త(స.అ) మరణించిన మొదటిరోజు తరువాత "సఖీఫయే బనీ సాయిదహ్"లో సహాబియుల పరస్పర విభేదాలతో మొదలైయ్యి ఇప్పటి వరకు కొనసాగుతూనే ఉంది. మరి ఎప్పటి వరకు ఉంటుందో తెలియదు, అని అందరు నమ్ముతారు.

## సహాబియులు మూడు రకాలు

**మొదటి రకం:** మంచి స్వభావం కలిగినవారు. అల్లాహ్ మరియు దైవప్రవక్త(స.అ) గురించి పూర్తిగా తెలిసినవారు. దైవప్రవక్త(స.అ) పై తమను తాము త్యాగమైపోవుటకు బైఅత్ చేసినవారు. దైవప్రవక్త(స.అ) పట్ల తమ చెప్పుచేతలలో అనుగుణంగా ఉండే నిజమైన సహాబియులు. వాళ్ళలో ఎటువంటి విరుద్ధం ఏర్పడ లేదు. దైవప్రవక్త(స.అ) తరువాత కూడా వాళ్ళు తమ మాటపై నిలబడే ఉన్నారు. ఇలాంటి సహాబియుల గురించే ఖుర్ఆన్‌లో పలు చోట్ల స్తోత్రించబడింది. వాళ్ళ గొప్పతనం, మంచి గుణాల గురించి పలుసార్లు దైవప్రవక్త(స.అ) చాటిచెప్పారు.

షియా ముస్లింలు ఈ సహాబీయుల ప్రస్తావన చాలా గౌరవంగా, పవిత్రంగా చేస్తారు. అహ్లెసున్నత్‌లు సహాబియులను ఎలా గౌరవిస్తారో అలాగే గౌరవిస్తారు.

**రెండవ రకం:** భయం లేదా ఆపేక్ష వల్ల ఇస్లాం మతాన్ని స్వీకరించి దైవప్రవక్త(స.అ) విధేయతగా వుండి అతనిపై తమ ఇస్లాం స్వీకార ఉపకారాన్ని చాటించేవారు. కొన్ని సంధర్భాలలో వారిని వ్యథించేవారు. దైవప్రవక్త(స.అ) ఆజ్ఞాను అనుసరించకుండా విస్పష్ట విషయాలకు వ్యతిరేకంగా తమ పరియాలోచనలే ముఖ్యమైనవిగా ప్రకటించేవారు. ఖుర్ఆన్ కూడా పలు చోట్ల వాళ్ళను బెదిరించింది మరికొన్ని చోట్లలో వాళ్ళను అల్లాహ్ శిక్ష నుండి భయపెట్టింది. అంతే కాదు చాలా ఆయతులలో వాళ్ళ అపవాదాన్ని వ్యక్తం చేసింది. దైవప్రవక్త(స.అ) కూడా చాలా హదీసులలో వాళ్ళ నుండి జాగ్రత్తగా ఉండమని ఉపదేశించారు. షియా ముస్లింలు ఇలాంటి సహాబియుల పట్ల ఎటువంటి పవిత్రత మరియు గౌరవాన్ని సమ్మతించరు.

**మూడవ రకం:** దైవప్రవక్త(స.అ)ను కీడు తలపెట్టాలనే ఆలోచన మనసులో పెట్టుకొని దైవప్రవక్త(స.అ)తో కలిసి ఉండే కపట సహాబియులు. ఇస్లాం స్వీకరించినట్లు వ్యక్తం చేసి లోపల మాత్రం అవిశ్వాసాన్ని దాచిపెట్టుకున్న వారు. దైవప్రవక్త(స.అ) చెంత కేవలం ఇస్లాం మరియు ముస్లిములను నాశనం చేయడానికే చేరినవారు. వాళ్ళ గురించి అల్లాహ్ పూర్తిగా ఒక సూరా[2]ను అవతరింపజేశాడు. పలు చోట్ల వాళ్ళను దూషించి నరకంలో చిట్టచివరి స్థానానికి అర్హులౌతారు అని భయపెట్టడం జరిగింది. దైవప్రవక్త(స.అ) కూడా వాళ్ళ గురించి చెబుతూ వాళ్ళ నుండి జాగ్రత్తగా వుండమని ఉపదేశించారు. మరి దైవప్రవక్త(స.అ), కొంతమంది సహాబీయులకు ఆ కపటవర్తనుల పేర్లను మరియు వాళ్ళ గుర్తులను సూచించారు. షియా మరియు సున్నీయులు ఇష్టపడని మరియు లఅనత్ చేసే వాళ్ళు వీళ్ళే.

2. ఖుర్ఆన్ లో ఒక అధ్యాయం

ఈ మూడు రకాల సహాబియులే కాకుండా ఇంకో రకం సహాబియులు కూడా వున్నారు. వాళ్ళు దైవప్రవక్త(స.అ) సహవాసమే కాకుండా వారితో ఆత్మీయ మరియు దైహిక ప్రత్యేక ప్రతిష్ట కలిగివున్నవారు. వాళ్ళకు అల్లాహ్ మరియు దైవప్రవక్త(స.అ), వేరే ఎవ్వరూ చేరలేనటువంటి విశిష్టతలను ప్రసాదించారు. వాళ్ళనే అహ్లెబైత్(అ.స) అంటారు. అల్లాహ్ వీళ్ళ నుండే అపవిత్రతను దూరంగా ఉంచి సంపూర్ణ పవిత్రులు చేశాడు.[3]

దైవప్రవక్త(స.అ) పై దురూద్ పంపడం మాదిరిగా వాళ్ళపై కూడా వాజిబ్ చేయబడింది. వాళ్ళ కోసమే ఖుమ్స్[4] లో ఒక భాగాన్ని కేటాయించబడింది.[5]

వాళ్ళ పట్ల ప్రేమను దైవప్రవక్త(స.అ) యొక్క దౌత్యానికి ప్రతిఫలముగా నియమించి ముస్లిములందరి పై వాజిబ్ చేయబడింది.[6]

ఎవరి ఆజ్ఞానుగుణంగా ఉండడానికి వాజిబ్ అని నిర్ణయించబడ్డారో ఆ ఉలుల్ అమ్ర్ వీళ్ళే.[7] ఖుర్ఆన్ వ్యాఖ్యా తెలిసిన వారు, దాని ధృడత్వం మరియు అనురూపాలు తెలిసిన పరిపక్వ జ్ఞానం కలిగిన వారూ, వీళ్ళే.[8]

3. అల్ అహ్జాబ్ సూరా:33, ఆయత్ 33.

4. సంవత్సరం చివరిలో మిగిలిన సొమ్ము నుంచి ఐదవ భాగం అల్లాహ్ మార్గంలో ఇవ్వడానికి “ఖుమ్స్” అంటారు.

5. అల్ అన్ఫాల్ సూరా:8, ఆయత్:41.

6. అల్ షూరా సూరా:42, ఆయత్:23.

7. అల్ నిసా సూరా:4, ఆయత్:59.

8. ఆలి ఇమ్రాన్ సూరా:3, ఆయత్:7.

దైవప్రవక్త(స.అ) సఖ్లైన్ హదీసులో, ఖుర్ఆన్‌తో పాటు జత చేసిన అహ్లెజిక్ర్ (దైవ స్మరణులూ) వీళ్ళే. ఆ రెండిటితో ఎల్లప్పుడూ కలిసి ఉండడానికి వాజిబ్‌గా నిశ్చయించారు.[9]

వీళ్ళ ఉదాహరణ జనాబె నూహ్(అ.స) ఓడ లాంటిది దానిపై ఎక్కినవారు ముక్తి పొందుతారు దాని నుండి దూరమైన వారు మునిగిపోతారు[10].

గౌరవనియులైన సహాబీయులకు కూడా అహ్లెబైత్(అ.స)ల విలువ, యోగ్యత గురించి తెలుసు. వాళ్ళను గౌరవించే వారు. షియా, వాళ్ళను సహాబియులందరి పై ఆధిక్యతను ఇస్తారు. వాళ్ళ గురించి షియాల వద్ద స్పష్టమైన ఎన్నో సాక్ష్యాలు మరియు రుజువులు ఉన్నాయి.

అహ్లెసున్నత్ వల్ జమాఅత్, అహ్లెబైత్(అ.స)లను గౌరవనియులని, శ్రేష్ఠత గలవారని, అందరి కన్న ఉత్తములని అంగీకరిస్తారు కాని సహాబియుల ఆ రకాలను నమ్మరు. సహాబియులలో కపట వర్తనులు కూజా ఉన్నారు, అని నమ్మరు. వాళ్ళ దృష్టిలో సహాబియులందరు, సృష్టిలో దైవప్రవక్త(స.అ) తరువాత ఉత్తములు. ఒక వేళ రకాలు ఉన్నా అవి కేవలం అందరి కన్న ముందు ఇస్లాం స్వీకరించిన వాళ్ళు మరియు అల్లాహ్ మార్గంలో యుద్ధం చేసిన వాళ్ళు, గానే. అందుకే ముందుగా ఖులాఫాయే రాషిదీన్[11]లను, సహాబీయులందరిలో శ్రేష్ఠతను ఇస్తారు. ఆ తరువాత వాళ్ళ విశ్వాసం ప్రకారం స్వర్గశుభవార్త ఇవ్వబడ్డ అష్రయే

9. కన్జుల్ వుమ్మాల్, భాగం44. ముస్నదె అహ్మద్, భాగం 5, పేజ్ 182.

10. ముస్తద్రికుల్ హాకిమ్, భాగం3, పేజ్151. సవాయిఖుల్ ముహ్రిఖహ్, పేజ్182, 234.

11. అనగా; అబూబక్ర్, ఉమర్, ఉస్మాన్ మరియు హజ్రత్ అలీ(అ.స)లు.

ముబష్షిరాహ్[12]లో మిగిలిన ఆరుగురిని గౌరవిస్తారు. అందుకే దైవప్రవక్త(స.అ) మరియు వారి సంతానంపై దురూద్ పంపినప్పుడల్లా తప్పకుండా సహాబీయు లందరిని కూడా అందులో చేరుస్తారు.

ఇవే నేను అహ్లె సున్నత్ ఉలమాల నుండి నేర్చుకున్న యథార్థాలు. మరి ఆ సహాబియుల రకాలు షియా ఉలమాలతో తెలుసుకున్నవి. ఈ విషయాలే నాకు సహాబీయుల పట్ల ఇంకా లోతుగా పరిశోధన మొదలు పెట్టడానికి బలమైన కారణాలుగా నిలిచాయి. అల్లాహ్ దయ గనుక ఉంటే ఈ పరిశోధనలో నేను నా ఉద్రేకములకు దూరమై, పక్షపాతం లేకుండా ఇరువైపుల మాటలను విని ఏది సరైనదో దానిని అనుసరిస్తానని అల్లాహ్‌తో ప్రమాణం చేశాను.

## రెండు నియమాలు

**పరిశోధకులు తప్పకుండా పాటించ వలసిన రెండు నియమాలు:**

1. పూర్తిగా సరైన మరియు తార్కిక విధానం, అనగా ఖుర్ఆన్ వ్యాఖ్యా మరియు దైవప్రవక్త(స.అ) సున్నత్‌లలో కేవలం ఇరువైపుల(షియా, సున్ని) వారు ఏకీభవించిన విషయాలనే నమ్మాలి.

2. బుద్ధి, జ్ఞానం మనిషికి అల్లాహ్ ప్రసాదించిన అన్నింటి కన్న పెద్ద అనుగ్రహం. దీని వల్లే అల్లాహ్ మనిషిని సృష్టితాలన్నీటిలో అందరికన్న ఉత్తములుగా నిశ్చయించాడు. అందుకే ఏ విషయం పైనైనా సాక్ష్యం ఇవ్వాలనుకుంటే దానినే ఉద్దేశించి వాళ్ళ వద్ద బుద్ధీ జ్ఞానం లేదా!, ఎందుకు వాళ్ళు బుద్ధిని పదును పెట్టరూ!

12. అబూబక్ర్, ఉమర్, అస్మాన్, ఇమామ్ అలీ, తల్హా, జుబైర్, సయీద్, అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్, సఅద్ బిన్ అబీ వఖ్ఖాస్, అబూ ఓబైదహ్ బిన్ జర్రాహ్ లు.

అని "అఫలా యాఖిలూన్", "అఫలా తఫఖ్ఖహూన్", "అఫలా యత దబ్బరూన్", "అఫలా యుబ్సిరూన్" అనే పదాలను ప్రవచిస్తాడు.

ఈ పరిశోధన క్రమంలో మీరు ఇలా నమ్మాలి; "నాకు ఏ ఒక్క సహాబీ పై నమ్మకం లేదు. వారు ఎటువంటి వారైనా సరే, నేను అమవినీ కాను, అబ్బాసీని కాను, ఫాతెమీని కూడా కాను. నేను సున్నీ లేదా షియా తెగకు చెందిన వాడిని కూడా కాను. నాకు అబూబక్ర్, ఉమర్ మరియు ఉస్మాన్‌లతో వైరం, లేదా అలీ(అ.స)తో వైరం లేదు. చివరికి హజ్రత్ హంజా హంతకుడు "వహ్షీ"తో కూడా వైరం లేదు ఎందుకంటే అతను ఇస్లాం స్వీకరించాడు. ఇస్లాం స్వీకరణ, పాత విషయాలను తుడిచేస్తుంది. దైవప్రవక్త(స.అ) కూడా వాడిని క్షమించేశారు.

నా ఆత్మను సత్యాన్వేషణ వాదిలో దింపేశాను. పూర్తి నిష్కపటముతో పాత ఆలోచనల నుండి విముక్తి పొందిన తరువాత అల్లాహ్ సహాయంతో సహాబీయుల స్థితిగతుల పరిశోధన మొదలు పెడుతున్నాను".

## పరిశోధన మొదలు

### *1.సహాబీయులు మరియు హుదైబియహ్ సంధి*

ఈ సంఘటన సారాంశం: హిజ్రీ శకం 6వ సం॥లో దైవప్రవక్త(స.అ) తమ 14 వందల సహాబీయులతో ఉమ్రా ఉద్దేశంతో మదీనా నుండి బయలుదేరారు. అందరికి తమ ఖడ్గాలను వాటి ఒరలోనే వుంచమని ఆదేశించారు. కేవలం ఉమ్రా చేసుకునేందుకే వచ్చాము అస్సల యుద్ధ చేసే ఉద్దేశమే లేదు అని ఖురైషియులకు

అర్థమైయ్యే విధంగా "జుల్ హులీఫహ్"[13] లో అందరు ఎహ్రామ్[14] ధరించి మరియు తఖ్లీద్[15] తో బలిచ్చే జంతువులను తీసుకొని బయలుదేరారు అయినప్పటికీ ఖురైషియులకు ముహమ్మద్(స.అ) తమ శక్తి సామర్ధ్యాలతో మక్కాలో ఖురైషియుల ఆడంబరాన్ని, ప్రతిష్టను మరియు దర్జాను మట్టి కరిపించారని అరేబీయుల ఎక్కడ అనుకుంటారో అని భయం పుట్టుకొచ్చింది. అందుకు "సుహైల్ బిన్ అమ్ర్ బిన్ అబ్దెవద్ అల్ ఆములి" ఆధిపత్యంలో ముహమ్మద్(స.అ) వద్దకు ఒక రాయబార సంఘంను దైవప్రవక్త(స.అ)తో "ఈ సంవత్సరం తిరిగి వెళ్ళిపోమని, వచ్చే సంవత్సరం మూడు రోజులు మనశ్శాంతిగా ఉమ్రా చేసుకునేందుకు మక్కాను ఖాళీ చేస్తాము" అని కోరమని పంపారు.

దాంతో పాటు కొన్ని కఠిన షరత్తులు కూడా పెట్టారు. అయినప్పటికీ దైవప్రవక్త(స.అ) ఇస్లాం శుభహేతువు కోరి వాటిని అంగీకరించారు. కాని సహాబీయులలో కొందరికి దైవప్రవక్త(స.అ) ఈ నిర్ణయం కొంచెం కూడా నచ్చలేదు. వాళ్ళు చాలా ఉగ్రంగా వ్యతిరేకించారు చివరకి ఉమర్ ఇబ్నె ఖత్తాబ్ వచ్చి మోటైన స్వరంలో "మీరు నిజమైన దైవప్రవక్త(స.అ) కారా"? అని ప్రశ్నించారు. దైవప్రవక్త(స.అ) "నిస్సందేహముగా!" అని అన్నారు. "మేము సత్యమార్గంపై మరియు మన శత్రువులు అసత్యమార్గంపై లేరా"? అని అడిగారు. దైవప్రవక్త(స.అ) "నిస్సందేహముగా మీరు చెప్పినట్లే" అని అన్నారు. "అయితే మేము మా మతం పట్ల ఇటువంటి అవమానాన్ని సహించలేము" అని ఉమర్ అన్నారు. "చూడండి, నేను అల్లాహ్ ప్రవక్త(స.అ)ను. నేను అల్లాహ్ పట్ల అపరాధానికి పాలుపడలేను ఎందుకంటే అల్లాయే నాకు రక్ష" అని దైవప్రవక్త(స.అ) అన్నారు. "అతి త్వరలో

13. మక్కా పట్టణానికి అతి దగ్గర ప్రదేశం.

14. హజ్జ్ చేసే సమయంలో ధరించే ప్రత్యేక దుస్తులు.

15. అల్లాహ్ మొక్కుబడికి సూచనగా మొడలలో వేసే పట్టెడలు.

మేము కాబాకు వెళ్ళి ప్రదక్షణాలు చేద్దామని మాతో మీరు చెప్పేవారు కారా?" అని ఉమర్ అడిగారు. కాని నేను "ఈ సంవత్సరమే మక్కా వచ్చి ప్రదక్షణాలు చేస్తామని అన్నానా!" అని దైవప్రవక్త(స.అ) అన్నారు. "ఇలా అని అనలేదు" అని ఉమర్ అన్నారు. "నీవు తప్పకుండా వస్తావు, వచ్చి ప్రదక్షణాలు చేస్తావు" అని దైవప్రవక్త(స.అ) అన్నారు.

ఆ తరువాత ఉమర్ అబూబక్ర్ వద్దకు వచ్చి "ఓ అబూబక్ర్! ఈ మనిషి అల్లాహ్ యొక్క నిజమైన దైవప్రవక్త(స.అ) కాదా"? అని అన్నారు. "అతను నిజమైన ప్రవక్తే" అని అబూబక్ర్ అన్నారు. ఆ తరువాత దైవప్రవక్త(స.అ)కు ప్రశ్నించిన ప్రశ్నలే అబూబక్ర్‌తో మరల అడిగారు, అబూబక్ర్, దైవప్రవక్త(స.అ) ఇచ్చిన జవాబులే ఇచ్చి ఇలా అన్నారు: "అతను అల్లాహ్ యొక్క దైవప్రవక్త(స.అ), అతను అల్లాహ్ పట్ల అపరాధానికి పాలుపడలేరు. అల్లాయే అతనికి రక్ష అందుకని నీవు వారినే ఆశ్రయించి ఉండు". దైవప్రవక్త(స.అ), సంధి పనులను ముగించిన తరువాత తమ సహాబీయులను ఇలా ఆదేశించారు: "మీరందరు వెళ్ళి బలివ్వండి మరియు తల వెంట్రుకలను తీయించుకోండి". (చరిత్ర కారుడు ఇలా ప్రవచించెను): అల్లాహ్ సాక్షిగా చెబుతున్నాను వాళ్ళలో ఏ ఒక్కరూ కదలలేదు అప్పటికే దైవప్రవక్త(స.అ) మూడు సార్లు ఆదేశించారు. ఎప్పుడైతే ఎవ్వరు కూడా వారి మాట వినలేదో దైవప్రవక్త(స.అ) లేచి తమ డేరాలోకి వెళ్ళిపోయారు. ఆ తరువాత బయటకు వచ్చి ఎవరితో మాట్లాడకుండా తమ తరపు నుండి ఒంటెను బలిచ్చి క్షౌరకుడిని పిలిచి తల వెంట్రుకలు తీయించేశారు. అది చూసి సహాబియులు కూడా వచ్చి బలిచ్చి

ఒకరి తల వెంట్రుకలను మరొకరు తీయించుకోవడం మొదలు పెట్టారు. అక్కడ పరిస్థితి ఒకరిని ఒకరు చంపుకుంటారేమోనట్లుగా అయ్యింది.[16]

ఇదీ హుదైబియహ్ సంధి సంఘటన సారాంశం. దీనిపై షియా, సున్నీయులిద్దరూ ఏకాభిప్రాయము కలిగి ఉన్నారు. చరిత్రకారులు ఉదాహరణకి తబరీ, ఇబ్నె అసీర్, ఇబ్నె సఅద్ మొదలగు వారు అలాగే “బుఖారీ” మరియు “ముస్లిం” కూడా వ్రాశారు.

నేను ఇలాంటి సంఘటన చదివి ప్రభావితుడవ్వకపోవడం మరియు ఆశ్చర్యపడకపోవడం అసాధ్యం. అందుకని నాకు ఇక్కడ నిలకడ అవసరం. తమ దైవప్రవక్త(స.అ) ముందు ఇలాంటి అసభ్య ప్రవర్తన చేస్తున్నారంటే ఈ సహాబీయులు ఎలాంటివారైవుంటారు!!!. ఈ సంఘటన తరువాత ప్రపంచలో బుద్ధిమంతుడెవరైనా సహాబీయులు, దైవప్రవక్త(స.అ) ఆజ్ఞను పాలించడానికి మనసా వాచా అమలు చేయడానికి తయారుగా ఉండేవారని నమ్ముతారా?. ఈ సంఘటన సహాబీయులను నిరాకరిస్తుంది. వాళ్ళ అసత్యపు ప్రమాణాలను బయట పెడుతుంది. దైవప్రవక్త(స.అ) ముందు ఇలాంటి అసభ్య ప్రవర్తన, మామూలు విషయమా!? లేదా ఇలా తెగించిన వారు క్షమార్హులా!? లేదా వాళ్ళ తెగింపు అంగీకరింపదగిందా!? అనే విషయాలను బుద్ధిమంతుడు గ్రహించగలడు. అల్లాహ్ ఇలా ప్రవచించెను:

---

16. ఈ సంఘటనను చరిత్రకారులే కాకుండా బుఖారీ తన “సహీ” అను పుస్తకంలో “కితాబుష్షురూతొ ఫిల్ జిహాద్” అను అధ్యాయం, భాగం 8, పేజ్ 122. ముస్లిం తన “సహీ” అను పుస్తకంలో “బాబొ సుల్హె హుదైబియహ్” లో లిఖించారు.

﴿فَلَا وَرَبِّكَ لَا يُؤْمِنُونَ حَتَّىٰ يُحَكِّمُوكَ فِيمَا شَجَرَ بَيْنَهُمْ ثُمَّ لَا يَجِدُوا فِي أَنفُسِهِمْ حَرَجًا مِّمَّا قَضَيْتَ وَيُسَلِّمُوا تَسْلِيمًا﴾

అనువాదం: ﴿కాదు, ముహమ్మద్! నీ ప్రభువు సాక్షిగా! వారు తమ పరస్పర విభేదాల విషయంలో నిన్ను న్యాయనిర్ణేతగా స్వీకరించనంతవరకు, ఇంకా నీవు ఏ నిర్ణయం చేసినా దానిని గురించి వారి మనస్సులలో కూడా ఏమాత్రం సంకోచం లేకుండా దానిని యథాతథంగా శిరసావహించనంతవరకు వారు నిజమైన విశ్వాసులు కాలేరు﴾.[17]

ఉమర్ ఇబ్నె ఖత్తాబ్ ఇక్కడ (దైవప్రవక్త(స.అ) నిర్ణయానికి) శిరసావహించారా?. దైవప్రవక్త(స.అ) తీర్పుపై మనసు సంకోచింపలేదా?. లేక దైవప్రవక్త(స.అ) నిర్ణయంలో వారికి అనుమానం కలగలేదా?. ముఖ్యంగా ఇలా అనడం "మీరు నిజమైన దైవప్రవక్త(స.అ) కారా?". అతి త్వరలో మేము కాబాకు వెళ్ళి ప్రదక్షణాలు చేద్దామని మాతో మీరు చెప్పేవారు కాదా?......చివరివరకు..., దైవప్రవక్త(స.అ) ఇచ్చిన జవాబులను అంగీకరించారా? వాటిని నమ్మి తృప్తి చెందారా?. అస్సల తృప్తి పొందలేదు, తృప్తే పొందుంటే అవే ప్రశ్నలు అబూబక్ర్ వద్దకు వెళ్ళి అడిగి ఉండేవారు కాదు. ఆ తరువాత అబూబక్ర్ జవాబులతో తృప్తి పొందారా?. దైవప్రవక్త(స.అ) మరియు అబూబక్ర్‌ల జవాబుతో సంతృప్తి పొందినట్లైవుంటే "నేను దాని కోసం చాలా పన్నాగాలు పన్నాను" అని ఎందుకు చెప్పినట్లు. ఉమర్ పన్నిన ఆ పన్నాగాలేమిటో ఆ అల్లాహ్ మరియు దైవప్రవక్త(స.అ)కే తెలియాలి. అంతేకాకుండా మిగిలిన వాళ్ళు ఎందుకు ఆజ్ఞను ఆచరించలేదు? దైవప్రవక్త(స.అ) మూడేసి సార్లు "మీరు లేచి బలిచ్చి తల

17. అల్ నిసా సూరా:4, ఆయత్:65.

వెంట్రుకలు తీయించుకోండి" అని ఆదేశించినప్పటికీ ఏ ఒక్కరు అమలు చేయలేదు.

సుబ్హానల్లాహ్, నాకు అస్సలా నమ్మకం కలగడం లేదు సహాబీయులు దైవప్రవక్త(స.అ) పట్ల ఇంత అసభ్యత మరియు అమర్యాదగా ప్రవర్తించగలరా? అని. ఒకవేళ ఈ సంఘటన కేవలం షియా ముస్లింల పుస్తకాలలో ఉండివుంటే నేను వెంటనే సహాబీయుల పై నింద అని అనేసేవాడిని. కాని ఈ సంఘటన ఎంత ప్రఖ్యాతి చెందిన మరియు సరైనది అంటే సున్ని మరియు షియా ముహద్దిసులందరూ[18] వ్రాశారు. ఏ విషయం పై షియా మరియు సున్నీయులు ఏకాభిప్రాయం కలిగి ఉంటారో దానినే అంగీకరించాలనే నా నిర్ణయం ప్రకారం ఆశ్చర్యపడి అంగీకరించడం తప్ప వేరే దారిలేదు. నేను ఏమని చెప్పను, బెఅసత్ నుండి హుదైబియహ్ సంధి వరకు ఇరవై సంవత్సరాలు దైవప్రవక్త(స.అ) వద్ద ఉన్నటువంటి సహాబీయుల తరపు నుండి ఎటువంటి సాకును తీసుకొని రాగలను. వాళ్ళు తమ కళ్ళతో దైవప్రవక్త(స.అ) సృష్టించిన అధ్భుతాలను చూశారు. రాత్రింబవళ్ళు ఖుర్ఆన్, వాళ్ళకు దైవప్రవక్త(స.అ)తో ఎలా వుండాలో, ఎలా మాట్లాడాలో నేర్పించింది. చివరికి అల్లాహ్, "ఒకవేళ మీ కంఠస్వరం దైవప్రవక్త(స.అ) కంఠస్వరానికి మించినట్లైతే మీరు చేసుకున్నదంతా వ్యర్ధమౌతుంది" అని హెచ్చరించాడు.

నేను మాత్రం "అందరిని ఉసికొల్పినవారు ఉమర్ ఇబ్నె ఖత్తాబేనా"!, అని ఆలోచనలో పడ్డాను. ఇతను అలా అసభ్యంగా ప్రవర్తించకపోయివుంటే ప్రజల్లో దైవప్రవక్త(స.అ) ఆదేశాన్ని వినీవిన్నట్లుగా వదిలేయడానికి ధైర్యం వచ్చేది కాదు. దైవప్రవక్త(స.అ)పై వారి అనుమానం, అవిధేయత మరియు చాలా సంధర్భాలలో

18. ఐతిహాసికులు, కథకులు, ఆవిష్కరించువారు, ధర్మ శాస్త్రం తెలిసిన వారు.

క్రమంగా నమాజులు చదువుతూనే వున్నాను, ఉపవాసాలు చేస్తూనే ఉన్నాను, సద్ఖా(ధర్మం) ఇస్తూనే ఉన్నాను, బానిసలను కొని (అల్లాహ్ మార్గంలో) విడుస్తూనే వున్నాను, నా ఈ ప్రవచనలపై ఏదైతే......, అని పూర్తి (హుదైబియా) సంఘటనను చేప్పేవారు.[19]

ఉమర్‌కు కూడా ఈ సంఘటనపై చింత ఉండేది అందుకే దానిపై నాకు నమ్మకం కలుగుతుంది. ఇది చాలా విలక్షణమైన సంఘటన కాని నిజమైన సంఘటన.

## *2.సహాబియులు మరియు గురువారం సంఘటన*

ఈ సంఘటన సారాంశం: దైవప్రవక్త(స.అ) మరణం కన్న మూడు రోజుల ముందు సహాబీయులందరు దైవప్రవక్త(స.అ) గృహానికి చేరారు. దైవప్రవక్త(స.అ) వాళ్ళతో నా కోసం కిత్ఫ్[20] మరియు సిరాబుడ్డిని తీసుకొని రండి "రుజుమార్గం నుండి తప్పుకోకుండా కాపాడేందుకు మీ కోసం ఒక లేఖనం వ్రాస్తాను" అని ఆదేశించారు. కాని సహాబియులలో వైరుధ్యం, అసమాధానం ఏర్పడింది. కొందరు స్పష్టంగా, ప్రత్యక్షంగా అవిధేయతను వ్యక్తం చేస్తూ వారి పై హిజ్యాన్[21] నిందను వేశారు. దైవప్రవక్త(స.అ)కు కోపం వచ్చింది. అతను ఏమి వ్రాయకుండానే వారందరిని తమ గృహం నుండి బయటకు పంపించేశారు. ఈ సంఘటనను ఇంకా వివరంగా తెలుసుకోవాలంటే దీన్ని చదవండి:

---

19. సీరతుల్ హలబియ్యహ్, బాబొ సుల్హెల్ హుదైబియహ్, భాగం 2, పేజీ 706.

20. కిత్ఫ్ అనగా మనిషి మరియు జంతువుల భుజంలో ఒక వెడల్పైన ఎముక వుంటుంది. కాగితం లేకపోవడంతో వాటిపైనే వ్రాసేవారు, (తోలు లేదా ఎముక).

21. సన్నిపాతము, రోగములో ఒడలు తెలియక మాట్లాడుట.

ఇబ్నె అబ్బాస్ కథనం: గురువారం నాడు దైవప్రవక్త(స.అ)కు వ్యథ ఎక్కువైయ్యింది. దైవప్రవక్త(స.అ), మీకు రుజుమార్గం నుండి తప్పనివ్వకుండా కాపాడేందుకు మీ కోసం ఒక లేఖనం వ్రాస్తాను అని అన్నారు. ఉమర్, "దైవప్రవక్త(స.అ) రోగము వ్యథలో ఒడలు తెలియక మాట్లాడుతున్నారు. మా వద్ద ఎలాగో ఖుర్ఆన్ ఉంది కదా, మాకు ఈ అల్లాహ్ గ్రంథమే చాలు (వేరేగా వ్రాసే అవసరం లేదు)" అని అన్నారు. ఈ మాటపై అక్కడున్న వాళ్ళలో విరుద్ధం ఏర్పడింది. తమలో తాము పోట్లాడుకున్నారు. అందులో కొందరు "(దైవప్రవక్త(స.అ)) తరువాత రుజుమార్గం నుండి తప్పకుండా వుండేందుకు వ్రాయాలని అనుకుంటున్న లేఖనాన్ని వ్రాసేందుకు దైవప్రవక్త(స.అ)కు కలం మరియు కాగితం ఇవ్వండి" అని అంటున్నారు, మరి కొందరు ఉమర్ చెప్పిన మాటను సంమతించారు. ఎప్పుడైతే దైవప్రవక్త(స.అ) సన్నిధిలో నువ్వానేనా అంటూ కోలాహలం ఎక్కువైయ్యిందో. దైవప్రవక్త(స.అ) "నా వద్ద నుండి వెళ్ళిపోండి" అని ఆదేశించారు.

ఇబ్నె అబ్బాస్ ఇలా చెబుతూ వుండేవారు: "చాలా బాధా కరమైన విషయం ఏమిటంటే వళ్ళ విరుద్ధం, అల్లకల్లోలం దైవప్రవక్త(స.అ)కు ఏమి వ్రాయనివ్వలేదు"[22]

ఈ సంఘటన నిజమైనది. ఇందులో ఎటువంటి సందేహం లేదు. దీన్ని అహ్లె సున్నత్ ఉలమాలు, ముహద్దిసీన్‌లు మరియు చరిత్ర కారులు ఎలాగైతే వ్రాశారో అలాగే షియా ఉలమాలు మరియు ముహద్దిసీన్‌లు తమ పుస్తకాలలో వ్రాశారు.

22. సహీ బుఖారీ, భాగం2, బాబొ ఖౌలిల్ మరీజ్, ఖూమూ అన్నీ. సహీ ముస్లిం, భాగం5, పేజీ 75, కితాబుల్ వసియ్యహ్ చవరిలో. ముస్నదే ఇమామ్ అహ్మద్, భాగం1, పేజీ 355 మరియు భాగం5, పేజీ 116. తారీఖే తబరి, భాగం2, పేజీ193. తారీఖె ఇబ్నె అసీర్, భాగం2, పేజీ320.

అందుకే నేను తీసుకున్న నిర్ణయం ప్రకారం అంగీకారానికి బలవంతం చేసింది. ఇక్కడ హజ్రత్ ఉమర్, దైవప్రవక్త(స.అ) పట్ల చేసిన అసభ్య ప్రవర్తన చూసి దిగ్భ్రమ చెందాను. ఇక మీరే ఆలోచించండి ఏమైవుంటుంది? అని. ఉమ్మత్‌ను తప్పుదు మార్గం నుండి రక్షించే విషయం ఇది. ఆ లేఖనంలో ముస్లిముల సందేహాలను దూరం చేసే ఏదో కొత్త విషయం ఉండే ఉంటుంది, అన్న విషయంలో సందేహం లేదు.

"దైవదైవప్రవక్త(స.అ), ఖిలాఫత్ కోసం హజ్రత్ అలీ(అ.స) పేరు వ్రాయాలని అనుకుంటున్నారు. దాన్ని పసిగట్టిన ఉమర్ ఆ లేఖనం వ్రాయనివ్వలేదు" అనే షియాల విశ్వాసాన్ని ప్రక్కన పెట్టండి. ఎందుకంటే బహుశ షియా తమ మాటతో మమ్మల్ని తృప్తి పరచలేరేమో అందుకు కారణం దానిని మేము ముందు నుండే విశ్వసించము, కాని దైవప్రవక్త(స.అ)ను మిక్కిలి కోపం తెప్పించిన ఆ బాధాకరమైన సంఘటన, చివరికి దైవప్రవక్త(స.అ) అందరిని బయటికి వెళ్ళగొట్టారు. ఇబ్నె అబ్బాస్ ఆ సంఘటనను స్మరిస్తూ ఎంత ఏడ్చేవారంటే ఆ కన్నీళ్ళతో రాళ్ళు తడిసిపోయేవీ. దీనిపై అహ్లె సున్నత్ ఏదైనా వివేకమైన వ్యాఖ్యా చేయగలరా?. ఉమర్, దైవప్రవక్త(స.అ) రోగతీవ్రతను గ్రహించారు. అందుకే "ఉమర్‌కు దైవప్రవక్త(స.అ)పై దయ కలిగి, వారు విశ్రాంతి తీసుకోవాలనే ఉద్దేశంతో అడ్డుకున్నారు" అనే అహ్లెసున్నత్‌ల సాకుని కనీసం ఏ బుద్ధిమాలిన మనిషైనా నమ్ముతాడా?.

ఉలమాలు ఒప్పుకొనే సమస్యే లేదు. నేను ఎన్నో సార్లు హజ్రత్ ఉమర్ కోసం ఏదైనా ఆక్షేపము దొరుకుతుందేమో అని ప్రయత్నించాను కాని సంఘటన ఎంత గట్టిదంటే అందులో ఎటువంటి కల్పితానికి అవకాశం లేదు. అంతకు మించి

మాజాల్లాహ్ ఒకవేళ "హిజ్యాన్"[23] పదానికి బదులుగా "తీవ్ర బాధ" అనే పదం పెట్టినా కూడా ఉమర్ చెప్పిన ఆ మాటకు వివేకమైన సాకు వెతకడం అంటే పులినోటి నుండి మాంసం తేవడంతో సమానం. "మా వద్ద ఖుర్ఆన్ వుంది, మాకు ఆ అల్లాహ్ గ్రంథమే చాలు" (అని ఉమర్ అన్నారు) అంటే ఉమర్ కు దైవప్రవక్త(స.అ) కన్నా ఎక్కువ తెలుసా?. ఖుర్ఆన్ ఉన్నప్పటికీ దైవప్రవక్త(స.అ) లేఖన అవసరం అని భావిస్తున్నారు కాని ఉమర్ ఉద్దేశంలో లేఖన అవసరం లేదా?. లేక దైవప్రవక్త(స.అ) వివేకాన్ని ఉమర్ వివేకంతో పోల్చితే దైవప్రవక్త(స.అ) వివేకం శూన్యమా?. హాషా లిల్లాహ్ (అల్లాహ్ చేయకుండుగాక) లేక ఉమర్ ఇలా చెప్పి ప్రజల్లో విరుద్ధం, విభేదం సృష్టించాలనుకుంటున్నారేమో. మాజాఅల్లాహ్.

అలా అని ఒకవేళ అహ్లెసున్నత్‌ల సాకును సరైనదిగా నమ్మినట్లైతే దైవప్రవక్త(స.అ)కు, ఉమర్ మంచి ఉద్దేశం తెలిదన్నమాట. ఒకవేళ అలాగే అయ్యివుంటే దైవప్రవక్త(స.అ), ఉమర్‌కు కృతజ్ఞత తెలుపుకోవాలే గాని ఇలా అసంతృప్తిగా అందరిని బయటకు వెళ్ళగొట్ట కూడదు కదా!.

"దైవప్రవక్త(స.అ) అందరికి తమ ఇంటి నుండి వెళ్ళగొట్టినప్పుడు అందరు మౌనంగా ఎందుకు బయటికి వచ్చేశారు" అని నేను ప్రశ్నించ వచ్చా?. ఇక్కడెలా దైవప్రవక్త(స.అ) ఆదేశాన్ని అమలు పరిచారు?. ఇప్పుడెందుకు దైవప్రవక్త(స.అ) హిజ్యాన్ చెబుతున్నారు అని అనలేదు?. కారణం చాలా స్పష్టంగా కనిపిస్తుంది దైవప్రవక్త(స.అ)కు లేఖనం వ్రాయనివ్వకుండా పురికొలిపి తమ ఉద్దేశంలో సఫలీ కృతులయ్యారని. విరుద్ధం మరియు అల్లకల్లోలం సృష్టించి తమ ఉద్దేశంలో సఫలీ కృతులయ్యాకా ఇక దైవప్రవక్త(స.అ) ఇంట్లో ఉండడంలో ఎటువంటి లాభం లేదు. కొందరు దైవప్రవక్త(స.అ) కోరికను లేఖనం వ్రాసేందుకు పూర్తి చేయమని మరి

23. రోగములో ఒడలు తెలియక మాట్లాడుట.

కొందరు ఉమర్ చెప్పినట్లుగా దైవప్రవక్త(స.అ) హిజ్యాన్‌కు గురయ్యారు అని అన్నారు. మాజాల్లాహ్ (అల్లాహ్ క్షమించుగాక).

ఈ విషయం కేవలం ఉమర్‌కే సంబంధించింది అయ్యి ఉంటే పరవాలేదు కాని ఈ సమస్య అంత సాధారణమైనది కూడా కాదు. ఎందుకంటే ఒకవేళ అలానే అయ్యివుంటే దైవప్రవక్త(స.అ), ఉమర్‌ను "నేను అల్లాహ్ ఆజ్ఞలేనిదే మాట్లాడను" అని శ్రద్ధ చెప్పి శాంత పరిచేవారు. హిజ్యాన్ ప్రస్తావనే వచ్చివుండేది కాదు. కాని ఇక్కడున్న సమస్యే వేరు. చాలా మంది అంతకు ముందు నుంచే సిద్ధంగా ఉన్నారు. అందుకే కావాలనే ఉద్దేశ పూర్వకంగా దైవప్రవక్త(స.అ) సన్నిధిలో అల్లకల్లోలం చేశారు. అల్లాహ్ ఆదేశాన్ని మరిచో లేక మరిపించో ప్రవర్తించారు. అల్లాహ్ ఖుర్ఆన్ లో ఇలా ప్రవచించెను:

﴿يَـٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ لَا تَرْفَعُوٓا۟ أَصْوَٰتَكُمْ فَوْقَ صَوْتِ ٱلنَّبِىِّ وَلَا تَجْهَرُوا۟ لَهُۥ بِٱلْقَوْلِ كَجَهْرِ بَعْضِكُمْ لِبَعْضٍ أَن تَحْبَطَ أَعْمَـٰلُكُمْ وَأَنتُمْ لَا تَشْعُرُونَ﴾

అనువాదం: ﴾ఓ విశ్వాసులారా! మీ కంఠస్వరాన్ని ప్రవక్త కంఠస్వరం కంటే పెంచకండి. మీరు పరస్పరం మాట్లాడుకునే విధంగా ప్రవక్తతో బిగ్గరగా మాట్లాడకండి, దానివల్ల, బహుశ మీరు చేసినదంతా మీకు తెలియకుండానే వ్యర్థమైపోవచ్చు ఆ సంగతి మీకు తెలియను కూడా తెలియకపోవచ్చు﴿.[24]

ఈ సంఘటనలో కంఠస్వరం పెంచడమే కాకుండా దానితో పాటు (అల్ అయాజు బిల్లాహ్) దైవప్రవక్త(స.అ)పై హిజ్యాన్ నింద కూడా మోపబడింది. ఆ

24. అల్ హుజరాత్ సూరా:49, ఆయత్:2.

తరువాత ఎంత అల్లకల్లోలం జరిగిందంటే దైవప్రవక్త(స.అ) సన్నిధిలో నువ్వానేనా అను అసభ్య ప్రవర్తనకు దారి తీసింది.

నా నమ్మకం ప్రకారంగా ఎక్కువ మంది ఉమర్ వైపు ఉన్నారు, అందుకే దైవప్రవక్త(స.అ) ఇక లేఖనం వ్రాసినా లాభం లేదనుకున్నారు. దైవప్రవక్త(స.అ)కు “వీళ్ళు నా లేఖనాన్ని గాని నా మాటను గాని గౌరవించరు” అని తెలుసు, ఎందుకంటే వీళ్ళు కంఠస్వరం పట్ల అల్లాహ్ ఆదేశాన్నే అచరించని వారు మరి అలాంటిది నా ఆదేశాలను ఎప్పుడు ఆచరించాలీ, అని.

దైవప్రవక్త(స.అ) వివేక పరంగా కూడా ఇక వాళ్ళ కోసం ఎటువంటి లేఖనం వ్రాయకపోవడమే సరైనది ఎందుకంటే దైవప్రవక్త(స.అ) జీవితంలోనే దాని గురించి పోట్లాడుకుంటున్నారంటే ఇక మరణించిన తరువాత దాని పై ఏమి అమలు చేస్తారు. అభ్యంతరం చేసేవారు ఇది హిజ్యాన్‌కు గుర్తై చెప్పిన మాటను ఉన్మాదిగా వ్రాసేశారు, దీనికి ప్రాధాన్యత ఎందుకు అనీ అంటారు, బహుశ చివరి క్షణాలలో దైవప్రవక్త(స.అ) ఉపదేశాలన్నింటిలో కూడా అనుమానిస్తారేమో అని లేఖనం వ్రాయడం మంచిది కాదు అని వ్రాయలేదేమో.

అస్తగ్ఫిరుల్లాహ్ రబ్బీ వ అతూబు ఇలైహ్. నేను దైవప్రవక్త(స.అ) సన్నిధిలో ఈ అసభ్య ప్రస్తావన పట్ల తౌబా చేస్తున్నాను.

సహాబియుల మరియు ఆ సమయంలో ఉన్న వాళ్ళు ఈ సంఘటనను స్మరిస్తూ రాళ్ళు తడిసిపోయేలా ఏడ్చేవారు, ముస్లిములు ఆ రోజును ఈ సంఘటన వలన చాలా దుఃఖ భరితమైన రోజు అని అనే వారు. మరి అలా ఉమర్ చేసిన ఆ పని క్షమింపదగినది అని నేను నా ఆత్మను ఎలా తృప్తి పరచాలో, నన్ను నేను ఎలా సర్దిచెప్పుకోవాలో తెలియడంలేదు. అందుకే నేను సాకులన్నీటినీ వదిలేశాను. ముందు నేను ఈ సంఘటననే మొదలు నుంచే నిరాకరించి రద్దు

చేసేద్దామనుకున్నాను కాని సహ్హాహ్[25]లలో దీనిని వ్రాయడమే కాకుండా ఈ సంఘటన సరైనది అని కూడా చెప్పారు. అలాంటి సమయంలో నేనేమి చేయగలను.

నా మనసైతే ఈ సంఘటన పరంగా ఉన్న విషయాలలో షియా ముస్లింల అభిప్రాయాలను సమ్మతించాలనుకుంటుంది, ఎందుకంటే వాళ్ళ వాదన కారణాలు వివేకమైనవి, తర్కమైనవి. మరి వాటికి ఎన్నో సరియైన వేరే దగ్గర పోలికగల కారణాలు కూడా ఉన్నాయి. నాకు ఇప్పటికి సయ్యద్ ముహమ్మద్ బాఖిర్ అల్ సద్ర్‌తో "దైవప్రవక్త(స.అ), ఇమామ్ అలీ(అ.అ) ఖిలాఫత్ గురించే లేఖనంలో వ్రాయాలని అనుకుంటున్నారని, సహాబియులందరిలో ఉమర్‌కే ఎందుకు అర్ధం అయ్యింది?, ఇది వారిలో ఉన్న తెలివిని వ్యక్తం చేయడం లేదా? ఈ విషయం పై మీ ఉద్దేశం ఏమిటి?" అని ప్రశ్నించగా "సయ్యద్ సద్ర్" ఇలా అన్నారు: కేవలం ఉమర్ మాత్రమే దానిని పసిగట్టలేదు అక్కడున్న వాళ్ళలో చాలా మంది ఉమర్ ఎదైతే అనుకున్నారో అదే అనుకున్నారు. ఎందుకంటే దైవప్రవక్త(స.అ) ఇంతకు ముందే "నేను మీ మధ్య రెండు అమూల్యమైన వస్తువులను వదిలి వెళ్తున్నాను అందులో ఒకటి అల్లాహ్ గ్రంథం రెండవది నా ఇత్రత్ నా అహ్లెబైత్(అ.స), నా తరువాత వీళ్ళతో కలిసున్నంత వరకు (నా తరువాత వీళ్ళను విడవనంత వరకు) రుజుమార్గం నుండి తప్పరు" అని సెలవిచ్చారు. చివరి నిమిషంలో కూడా ఇంచుమించు అదే చెప్పారు "రుజుమార్గం నుంచి తప్పకుండా ఉండేందుకు ఒక లేఖనం వ్రాస్తాను" అని. ఉమర్‌తో పాటు అక్కడున్న అందరికి దైవప్రవక్త(స.అ) గదీర్ మైదానంలో ప్రకటించిన విషయాన్నే ఇప్పుడు అల్లాహ్ గ్రంథం మరియు అహ్లెబైత్(అ.స)ను వదలకుండా పట్టుకొని ఉండమని లిఖించి వాజిబ్ చేయాలని అనుకుంటున్నారు అని అర్ధమైయ్యింది. అహ్లెబైత్(అ.స)లలో

25. అహ్లె సున్నత్ ల హదీసుల సరైన పుస్తకాలు.

ప్రముఖులు హజ్రత్ అలీ(అ.స) అంటే ఇంకో విధంగా ఖుర్ఆన్ మరియు అలీ(అ.స)ను వదలకండి అని సెలవిస్తున్నారన్నమాట. ఇలాంటి ప్రస్తావనలు వేరే సంధర్భాలలో కూడా చేసివున్నారు. ఏలననగా ఖురైషియులలో ఎక్కువమంది హజ్రత్ అలీని ఇష్టపడే వారు కాదు. దానికి మొదటి కారణం అతను వయసులో చిన్నవారు రెండవది అతను ఖురైషియుల గర్వాన్ని మట్టిలో కలిపేశారు, వాళ్ళను మట్టి కరిపించారు, వాళ్ళ వీరులను హతమార్చారు. అలా అయినప్పటికీ వీళ్ళు దైవప్రవక్త(స.అ)కు వ్యతిరేకంగా హుదైబియహ్ మరియు అబ్దుల్లాహ్ ఇబ్నె ఉబయ్ జనాజా నమాజు సంధర్భంలో లేదా అలాంటివే వేరే సంధర్భాలలో చేసారో అంతలా సాహసం చేయలేరు. ఈ సంఘటలన్నీటిని చరిత్ర తన ఒడిలో భద్రపరుచుకొని వుంది. ఈ సంఘటన కూడా ఆ రకం సంఘటనలు లాంటిదే. ఇందులో కూడా అసభ్యత ప్రవర్తన ఉంది కాని హుదైబియహ్ లాంటిది కాదు. ఇందులో అసభ్యత ప్రవర్తన ఫలితంగా మరి కొందరు అసభ్యంగా ప్రవర్తించడం మొదలు పెట్టారు అందుకే దైవప్రవక్త(స.అ) సన్నిధిలో అల్లకల్లోలం జరిగింది.

ఉమర్ చెప్పిన మాట హదీస్ ఉద్దేశానికి పూర్తి వ్యతిరేకం, ఎందుకంటే దైవప్రవక్త(స.అ), “ఖుర్ఆన్ మరియు నా కుటుంబ సభ్యులను వీడకండి” అని ఆదేశించారు. ఉమర్ “మా వద్ద ఖుర్ఆన్ ఉంది అదే మాకు చాలు” అని అన్నారు, అంటే అహ్లెబైత్(అ.స)ల అవసరం లేదు అని దానికి అర్థం. ఈ సంఘటనకు సహాబియుల ఉద్దేశం దైవప్రవక్త(స.అ)కు వ్యతిరేకించడమే అనే వ్యాఖ్యా తప్పవేరే ఏముంటుంది. మాకు అల్లాహ్ గ్రంథం చాలు అనే వాక్యాన్ని కేవలం మాకు అల్లాహ్ చాలు దైవప్రవక్త(స.అ) అవసరం లేదు అని వ్యాఖ్యానించవచ్చు కాని అది కూడా ఇస్లాంకు విరుద్ధం మరియు అవివేక సాకు.

అందుకే నేను గ్రుడ్డి పక్షపాతము మరియు అసంబంధ్ధమైన ఉద్రేకాల మార్గాన్ని వదిలిన తరువాత నిర్మలబుద్ధి, సరళ ఆలోచనతో “షియాల నిర్ధారణ

పూర్తిగా సరైనది" అని అంగీకరించాను. ఒకవేళ నా ఈ ఆలోచన తప్పైనా "మాకు అల్లాహ్ గ్రంథం చాలు" అని చెప్పి దైవప్రవక్త(స.అ)కు వ్యతిరేకించడం కన్న తక్కువే. ముస్లిం అధికారులలో కొందరు దైవప్రవక్త(స.అ) సున్నతులను, వాటిలో వైరుధ్యములున్నాయి అని చెప్పి నిరాకరించారు. అందులో కూడా ఇస్లాం చరిత్ర యొక్క సంఘటనల అనుసరణే ఉంది. నేను ఈ సంఘటనకు మరియు ఉమ్మత్ రుజుమార్గం నుండి దూరం అవ్వడానికి కేవలం ఉమర్ ఒక్కరే బాధ్యులు కారు అతని అడుగుజాడలో నడిచి అతని అభిప్రాయంతో ఏకీభవించి దైవప్రవక్త(స.అ) ఆదేశాన్ని వ్యతిరేకించిన సహాబీయులందరిని బాధ్యులుగా భావిస్తాను.

ఈ సంఘటనను చదివి ఏమీ జరగనట్లు ముందుకు వెళ్ళిపోయే వాళ్ళపై నాకు చాలా ఆశ్చర్యం కలుగుతుంది. ఇబ్నె అబ్బాస్ వచనానుసారంగా చరిత్రలో చాలా సంఘటనలలో అన్నింటి కన్న పెద్ద సంఘటన ఇది. ఒక సహాబీ ప్రతిష్టతను కాపాడడానికి మరియు అతని తప్పును కప్పిపూడ్చడానికి దైవప్రవక్త(స.అ) ప్రతిష్ట మరియు ఇస్లాం ఉపదేశాలు బలైపోతాయని తెలిసి కూడా పరవాలేదు అని, పూర్తి ప్రయత్నం చేస్తున్న వారిని చూస్తే ఇంకా ఆశ్చర్యం కలుగుతుంది.

మనకు యథార్థాన్ని వదిలి పారిపోయే అవసరం ఏముంది?, మేము మా కోరికలకు అనుకూలంగా లేని అంశాలను ఎందుకు నొక్కేయ్యాలని అనుకుంటాము?. సహాబీయులు కూడా మనలాగే మనుషులని ఎందుకని అంగీకరించము?. వాళ్ళ వద్ద కూడా ఇష్ట అయిష్టాలు, కోరికలు, అన్నీ ఉంటాయి. వాళ్ళు కూడా మంచి పనులు చేస్తారు మరియు తప్పుడు పనులు కూడా చేస్తారు.

అల్లాహ్ గ్రంథంలో పూర్వ దైవప్రవక్త(స.అ)ల సంఘటనాలు, "ప్రజలు, ప్రవక్తల నుండి అద్భుతాలు చూసినప్పటికీ వాళ్ళతో శత్రుత్వానికి కూడా వెనకాడేవారు కాదు" అనే ప్రస్తావన చదివినప్పుడల్లా నా ఆశ్చర్యం తగ్గేది.

﴿رَبَّنَا لَا تُزِغْ قُلُوبَنَا بَعْدَ إِذْ هَدَيْتَنَا وَهَبْ لَنَا مِن لَّدُنكَ رَحْمَةً ۚ إِنَّكَ أَنتَ ٱلْوَهَّابُ﴾

అనువాదం: ﴾ప్రభూ! నీవు మాకు సరియైన మార్గాన్ని చూపావు. ఇక మా మనస్సులను వక్ర మార్గం వైపునకు మళ్ళించకు. నీ కారుణ్య నిధి నుండి మాకు కారుణ్యాన్ని ప్రసాదించు. నిజమైన దాతవు నీవే﴿.[26]

షియాలు, ముస్లిముల పై పడుతున్న చాలా కష్టాలకు రెండవ ఖలీఫాయే బాధ్యులు అని ఎందుకు అంటారో నాకు ఇప్పుడు తెలుస్తుంది. అతనే ఉమ్మత్‌ను దైవప్రవక్త(స.అ), ఉమ్మత్ మార్గదర్శనం కోసం వ్రాయలనుకున్న లేఖానం నుండి దూరం చేశారు. ఇలా చేయడానికి కారణం ఏమిటి?. ఎవరైతే వ్యక్తిత్వాలకు మించి పోయి సత్యాన్ని తెలుసుకున్నాడో అతని స్థానాన్ని తాయిాదు చేయగలడు. మరి ఎవరైతే సత్యాన్ని వ్యక్తిత్వాలతోనే తెలుసుకున్నాడో అతనితో మాట్లాడడం కూడా వ్యర్థం అని నేను నమ్ముతాను.

## *3. సహాబీయులు మరియు ఒసామా సైన్యం*

ఈ సంఘటన సంక్షిప్తంగా: దైవప్రవక్త(స.అ) తమ మరణానికి రెండు రోజులు ముందు రోమ్(rome)తో యుద్ధానికి ఒక సైన్యాన్ని సిద్ధం చేసి ఆ సైన్యానికి ఉసామా బిన్ జైద్ బిన్ హారిసహ్‌ను నాయకుడిగా నియమించారు. అతని వయస్సు 18 సం॥లు. ఆ సైన్యంలో అబూబక్ర్, ఉమర్ మరియు అబూ ఉబైదహ్ లాంటి పెద్ద పెద్ద సహాబీయులు, ముహాజిరీన్[27] మరియు అన్సార్[28]ల నుండి

26. ఆలి ఇమ్రాన్ సూరా:3, ఆయత్:8.

27. ప్రవక్తతో మక్కా నుండి మదీనా కు వలసి వచ్చిన వాళ్ళు.

28. మదీనాలో ప్రవక్త కు సహాయం చేసిన ముస్లిములు.

ప్రముఖులు కూడా ఉన్నారు. అందులో కొందరు ఉసామా నాయకత్వంపై "ఇంకా ముఖంపై గడ్డం కూడా మొలవనటువంటి యువకుడిని ఎందుకు మాపై నాయకుడిగా నియమించారు" అని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇంతకు ముందు కూడా ఇలాగే అతని తండ్రి నాయకత్వం పై కూడా అభ్యంతరం తెలిపారు.

దైవప్రవక్త(స.అ)కు సహాబియుల ఈ పరిహాసం మరియు ఎగతాళి విని చాలా కోపం వచ్చింది. వారు తీవ్ర జ్వరంతో ఉన్నప్పటికీ, ఇద్దరి సహాయంతో తమ ఇంటి నుండి బాయటికి కాళ్ళను నేలపై ఈడుస్తూ వచ్చి పీఠం పైకి వెళ్ళి అల్లాహ్ స్తుతి అనంతరం "ప్రజలారా! ఈ ఉసామా యొక్క నాయకత్వం గురించి నేను ఏమి వింటున్నాను?. ఇదేమి కొత్తకాదు. మీరు ఇంతకు ముందు ఇతడి తండ్రి యొక్క నాయకత్వం పై కూడా అభ్యంతరం తెలిపారు. అల్లాహ్ సాక్షిగా చెబుతున్నాను అప్పుడు జైద్ నాయకత్వానికి అర్హుడు, మరి అతని తరువాత ఇప్పుడు అతని కుమారుడు దానికి తగిన అర్హత కలిగిన వాడు" అని అన్నారు.[29]

ఆ తరువాత దైవప్రవక్త(స.అ) వాళ్ళలో వెళ్ళేందుకు ఉత్సాహం కలిపించేందుకై "ఉసామా సైన్యాన్ని సిద్ధం చేయండి, ఉసామా సైన్యాన్ని సాగనంపండి" అని అన్నారు. ఇలా క్రమంగా దైవప్రవక్త(స.అ) ఎన్నో సార్లు చేప్పారు. కాని ప్రజల్లో ఎటువంటి కదలిక కనబడలేదు. ఇక ఇప్పుడు నా మనసులో "అల్లాహ్ మరియు దైవప్రవక్త(స.అ) పట్ల ఇటువంటి అసభ్య ప్రవర్తన సాహసం ఎలా సాధ్యం?" అని ప్రశ్న పుట్టుకొచ్చింది. ఎల్లప్పుడూ విశ్వాసుల లాభం కోసం ఆలోచించే మరియు

29. తబఖాతె ఇబ్నె సఅద్, భాగం2, పేజీ190. తారీఖె ఇబ్నె అసీర్, భాగం2, పేజీ317. అల్ సీరతుల్ హలబియ్యహ్, భాగం3, పేజీ 207. తారీఖే తబరీ, భాగం3, పేజీ226.

వాళ్ళ పరిస్థితులపై జాలి పడే దైవప్రవక్త(స.అ) ఆదేశాలను వ్యతిరేకించడం! అంటే దీనికి అర్ధమేమిటీ!!!?.

నేనైతే ఇలాంటి విరుద్ధాన్ని మరియు ఇలాంటి అసభ్య ప్రవర్తన సాహసం పట్ల ఎటువంటి వివేక వ్యాఖ్యాన్ని ఆలోచించలేను. అలాగే నా వల్లే వేరే మనిషి కూడా ఆలోచించలేడు.

నా మనసు కూడా వేరే సంఘటనలను వదిలేసినట్లు దగ్గర నుండో లేదా దూరం నుండో సహాబీయుల ప్రతిష్టకు దెబ్బతీస్తున్న ఈ సంఘటన నుండి కూడా కళ్ళు మూసుకొని ముందుకు జారుకుందామనో లేదా తప్పుడు సంఘటన అని రద్దైపోవాలనో, అనుకుంది. కాని షియా మరియు సున్నీయులు చరిత్రకారులు వ్రాసిన నిజాన్ని ఎలా నిరాకరించ గలను.

న్యాయంగా వుంటానని, స్వమతపక్షపాతం లేకుండా, యధార్ధం తప్ప వేరే ఎటువంటి విషయాన్ని ప్రాముఖ్యత ఇవ్వను అని నేను నా అల్లాహ్‌తో ప్రతిజ్ఞ చేశాను. ఇలాంటి సంధర్భంలో నిజం చాలా చేదుగా వుంది. దైవప్రవక్త(స.అ) ప్రవచనం ప్రకారం; "నీకు వ్యతిరేకంగా వున్నా సరే యథార్ధాన్నే పలుకు, అవి చేదుగా ఉన్నా సరే యథార్ధాన్నే పలుకు".

ఈ సంఘటనలో ఉసామా నాయకత్వాన్ని నిరాకరించిన సహాబీయులు నిజానికి అల్లాహ్ ఆదేశాన్ని వ్యతిరేకరించడం, సందేహం లేని మరియు సాకుకు వీలు లేని సుస్పష్ట సాక్ష్యాలను వ్యతిరేకించడం, అన్నది యధార్ధం. ఇందులో వాళ్ళ వద్ద వివేకమైన కారణాలు లేవు జీవం లేని కొన్ని కారణాలు తప్ప; అది

“సహాబీయులు మరియు సలఫె సాలెహ్‌ల[30] ప్రతిష్టతను కాపాడడానికి చేసిన ప్రయత్నం” అని. వివేకులు, బుద్ధిమంతులలో ఖుర్ఆన్ ప్రవచించినట్లు మాటలు అర్ధం కాకపోని వాళ్ళతో జత కలిసినవారు, మూర్ఖులు లేదా పక్షపాతం వల్ల కళ్ళు మూసుకు పోయి వాజిబ్[31] మరియు హరామ్[32] లలో తేడా తెలియనివాళ్ళు తప్ప మరెవ్వరూ ఇలాంటి మాటలను ఎన్నడూ అంగీకరించలేరు.

నేను ఆ సహాబీయుల కొరకు ఏదైన సాకు కోసం చాలా విచారించాను. కాని నా విచారణకు ఫలితం దక్కలేదు.

ఆ తరువాత నేను ఈ సంఘటనకు సంబంధించిన అహ్లెసున్నత్‌ల సాకులను చదివాను. “వాళ్ళు ఖురైషియులలో పూజ్యులు, పెద్దవారని, వాళ్ళు అందరికన్న ముందు ఇస్లాం స్వీకరించిన వారని మరి ఉసామా ఒక యువకుడని. అతడు ఇస్లాం యొక్క ప్రతిష్టను చాటిచూపినటువంటి బద్ర్, ఒహద్, హునైన్ యుద్ధాలలో కూడా పాలుకోలేదని, అతడికి ఇస్లాంలో పెద్దగా అనుభవం కూడా లేదని అంతే కాకుండా అతనొక చాలా చిన్న వయసుగల యువకుడు, సాధారణంగా వృద్ధులు, పెద్దవారు ఇలాంటి వాళ్ళని సహించలేరని. సహజంగా అటువంటి వారి ఆదేశాలను ఆచరించడానికి సిద్ధ పడరని. అందుకే వాళ్ళు ఉసామా నాయకత్వాన్ని వ్యతిరేకించి ఉసామా స్థానంలో ఎవరో ఒక పెద్ద మరియు ప్రముఖ సహాబీని నాయకుడిగా నియమించమని దైవప్రవక్త(స.అ)తో కోరారు” అనే సాకులను ప్రవచించారు. కాని నేను వాళ్ళ ఆ కారణాలలో

30. సన్మార్గులైన పూర్వ పరంపర, ఇస్లాంలో మొదటి మూడు తరాల ముస్లిములకు ఈ పదం వాడటం సంప్రదాయం.

31. ఇస్లాం అవశ్యకం చేసిన కార్యములు(శాస్త్రియమైన).

32. ఇస్లాం నిషేదించిన కార్యము(అశాస్త్రియమైన).

అనుకూలమైన షరీఅత్ పరంగా గాని, బుద్ధి పరంగా గాని సాక్ష్యాలు పొంద లేకపోయాను. ఖుర్ఆన్ పఠించే మరియు దాని ఆదేశాలు తెలిసిన ముస్లిముకు ఈ కారణాలకు తిరస్కరించడం తప్ప వేరే దారి లేదు. ఎందుకంటే అల్లాహ్ ఇలా ప్రవచించాడు:

﴿.....وَمَآ ءَاتَىٰكُمُ ٱلرَّسُولُ فَخُذُوهُ وَمَا نَهَىٰكُمۡ عَنۡهُ فَٱنتَهُواْۚ وَٱتَّقُواْ ٱللَّهَۖ إِنَّ ٱللَّهَ شَدِيدُ ٱلۡعِقَابِ﴾

అనువాదం: ﴿దైవప్రవక్త(స.అ) మీకు ఇచ్చిన దాన్ని తీసుకోండి, ఆయన మిమ్మల్ని నిషేధించిన దాని జోలికిపోవకండి. అల్లాహ్‌కు భయపడండి, అల్లాహ్ కఠినంగా శిక్షించేవాడు﴾.[33]

﴿وَمَا كَانَ لِمُؤۡمِنٖ وَلَا مُؤۡمِنَةٍ إِذَا قَضَى ٱللَّهُ وَرَسُولُهُۥٓ أَمۡرًا أَن يَكُونَ لَهُمُ ٱلۡخِيَرَةُ مِنۡ أَمۡرِهِمۡۗ وَمَن يَعۡصِ ٱللَّهَ وَرَسُولَهُۥ فَقَدۡ ضَلَّ ضَلَٰلٗا مُّبِينٗا﴾

అనువాదం: ﴿అల్లాహ్, ఆయన ప్రవక్తా, ఏ విషయంలోనైనా ఒక తీర్పు చేసినప్పుడు విశ్వాసి అయిన ఏ పురుషునికైనా, విశ్వాసురాలైన ఏ స్త్రీకైనా, తరువాత తమ యొక్క ఆ విషయంలో స్వయంగా మళ్ళీ ఒక నిర్ణయం తీసుకునే హక్కులేదు. ఇంకా ఎవడైనా అల్లాహ్ కు, ఆయన ప్రవక్తకు అవిధేయత చూపితే, అతడు స్పష్టంగా మార్గ భ్రష్టతకు గురి అయినట్లే﴾.[34]

33. అల్ హష్ర్ సూరా:59, ఆయత్:7.

34. అల్ అహ్జాబ్ సూరా:33, ఆయత్:36.

ఈ సుస్పష్ట సాక్ష్యాల తరువాత కూడా వివేకులకు అంగీకరించడానికై ఎటువంటి సాకు మిగిలి వుంటుంది?. “దైవప్రవక్త(స.అ)కు కోపం తెప్పించడం అల్లాహ్‌కు కోపం తెప్పించడంతో సమానం” అని తెలిసి కూడా వారిని ఉన్మాదం పలికే వారిగా మరియు చివరి రోజులలో జ్వరంతో ఉన్నప్పుడు వారి సన్నిధిలో చేసిన అల్లకల్లోలంతో అందరిని గది నుండి బయటకు వెళ్ళగొట్టాల్సిన పరిస్థితి తీసుకొచ్చిన ఈ ప్రజల గురించి ఏమని చెప్పగలను!. వీళ్ళు మరల రుజు మార్గం పై రావడం మరియు అల్లాహ్ ఆస్థానములో తమ పనుల పట్ల తౌబా చేసి ఖుర్ఆన్ ఆదేశం ప్రకారం దైవప్రవక్త(స.అ)ను తమకోసం అస్తగ్ఫార్ చేయమని ప్రాధేయపడకుండా అరేబీయుల వచనానుసారంగా “పరిస్థితి ఇంకా దిగజారిపోయింది” అనే విధంగా ఇంకా ఉన్మాది నిందతో కలిగిన పుందు కూడా ఆరకుండానే ఉసామా నాయకత్వంపై వ్యంగ్య ప్రవర్తనలు, పరిహాసములు చేయడం దయామయుడైన దైవప్రవక్త(స.అ) పట్ల చేసిన అసభ్య ప్రవర్తన సాహసం దైవప్రవక్త(స.అ) హక్కును గాని, గౌరవాన్ని గాని ఉంచలేదు. చరిత్రకారుల ప్రవచన ప్రకారం; దైవప్రవక్త(స.అ)ను తీవ్ర జ్వరంతో రెండు మనుషుల సహాయంతో కాళ్ళను నేలపై ఈడుస్తూ బలవంతంగా బయటకు వచ్చేటట్లు చేయడం, ఆ తరువాత ఉసామా నాయకత్వానికి అర్హుడు అని ప్రమాణం చేసేటట్లు చేయడం, వీళ్ళు ఇంతకు మందు జైద్ బిన్ హారిసహ్ నాయకత్వంపై కూడా అభ్యంతరించారని ప్రకటించేలా చేయడం. వీటన్నీటితో స్పష్టంగా తెలుస్తుందేమిటంటే వీళ్ళు ఇంతకు ముందు చేసిన ఇలాంటి ఘన కార్యాలు చాలా ఉన్నాయనీ, మరి వాళ్ళ ఆ ప్రవర్తనలు, వీళ్ళు దైవప్రవక్త(స.అ) ఒక విషయాన్ని తీర్మానించిన తరువాత ఇక దానిపై ఎటువంటి సందేహం కలగని వాళ్ళ నుండి కారనీ, మరియు దైవప్రవక్త(స.అ) ముందు తమ శిరసావహించిన వారిలా కాకుండా అల్లాహ్ మరియు దైవప్రవక్త(స.అ) ఆదేశాలకు కూడా వ్యతిరేకించడానికి

వెనకాడని, అభ్యంతరం తమ హక్కులా భావించే శత్రువులలో అనుకుంటున్నారు, అని అనడానికి సాక్ష్యాలు.

ఈ స్పష్టమైన వ్యతిరేకానికి ఇదీ ఒక సాక్ష్యమే, వాళ్ళు దైవప్రవక్త(స.అ)ను కోపంగా తమ చేతులతో ఆ సైన్య జెండాను తయారు చేయడం చూశారు, అందరికి త్వరగా సిద్ధపరచండి అని ఆదేశించడం కూడా చూశారు, అయినప్పటికీ వాళ్ళు వాటన్నీటిని చాలా మాములుగా తీసుకొని ఉసామా సైన్యంతో వెళ్ళలేదు. చివరికి దైవప్రవక్త(స.అ) వెళ్తూ వెళ్తూ ఉమ్మత్‌లో కొంతమంది చేసిన తప్పుకు అందరు ఎక్కడ తిరిగి మరల అవిశ్వాసులైపోతారో, ఎక్కడ నరక ఇందనానికి బలవుతారో అనే బాధను మనసులో పెట్టుకొని వెళ్ళిపోయారు (మరణించారు).

ఒకవేళ ఈ సంఘటనను ఇంకా కొంచెం పరిశీలనగా చూసినట్లైతే దీనికి అందరికన్న ఎక్కువ బాధ్యులు మరియు రాజకీయ మెలికల మూల కారణం రెండవ ఖలీఫా అని తెలుస్తుంది. అతనే దైవప్రవక్త(స.అ) మరణాంతరం కూడా అబూబక్ర్‌తో ఉసామాను తొలగించి వేరే వారిని సైన్యాధిపతిగా నియమించమని కోరారు. దానికి అబూబక్ర్ కోపంగా “ఖత్తాబ్ కుమారా! నీ తల్లికి నీ వల్ల దుఖః కలుగుగాక, దైవప్రవక్త(స.అ) నియమించిన వారికి నేనెలా తొలగించగలను” అని జవాబిచ్చారు.[35]

అబూబక్ర్‌కు తెలిసిన నిజం ఎందుకు ఉమర్‌కు అర్థం కాలేదు? లేదా ఇందులోను చరిత్రకారులకు అర్థం కానటువంటి విషయం, లేదా వాళ్ళ అలవాటు ప్రకారం ఎలాగైతే ఉన్మాది అనే పదాన్ని తీవ్రరోగంగా మార్చారో అలాగే ఇక్కడ

35. తబఖాతె ఇబ్నె సఅద్, భాగం2, పేజీ190. తారీఖె తబరీ, భాగం3, పేజీ226.

ఉమర్ ప్రతిష్టతను కాపాడాలని దాచివేయడం వంటి వేరే ఏదైనా రహస్యం ఉందా?.

గురువారం నాడు దైవప్రవక్త(స.అ)ను తీవ్రకోపానికి గురి చేసిన సహాబీయుల పేర్లపై నాకు చాలా ఆశ్చర్యం కలుగుతుంది. వారిపై ఉన్మాద నిందను వేశారు, ఆ తరువాత "మాకు అల్లాహ్ గ్రంథం చాలు" అని ప్రకటించేశారు అప్పటికే ఖుర్ఆన్‌లో ఇలా ఆదేశం ఇవ్వడం జరిగింది.

﴿قُلۡ إِن كُنتُمۡ تُحِبُّونَ ٱللَّهَ فَٱتَّبِعُونِي يُحۡبِبۡكُمُ ٱللَّهُ﴾

అనువాదం: ﴿ప్రవక్తా! నీవు ప్రజలకు ఇలా చెప్పు: "మీకు నిజంగానే అల్లాహ్ పట్ల ప్రేమ ఉంటే నన్ను అనుసరించండి. అప్పుడు అల్లాహ్ మిమ్మల్ని ప్రేమిస్తాడు" [36] ﴾.

అంటే ఈ సహాబీయులకు అల్లాహ్ గ్రంథం మరియు ఆదేశాల గురించి, ఆ గ్రంథం అవతరించబడ్డ దైవప్రవక్త(స.అ) కన్న ఎక్కువ తెలుసా?. ఆ గురువారపు సంఘటన అయిన రెండు రోజుల తరువాత మరియు వారి మరణానికి రెండు రోజుల ముందు దైవప్రవక్త(స.అ)కు ఇంకా కోపం తెప్పించి వారి ఆజ్ఞను పాటించకుండా ఉసామా నాయకత్వంపై అభ్యంతరించారు.

ఆ సంఘటన ఎంత తీవ్రమైనదంటే దైవప్రవక్త(స.అ)కు బలవంతంగా ఇంటి నుండి బయటకు రావలసి వచ్చింది. పీఠంపై ఎక్కి నా మాటలు ఉన్మాదమైనవి కావు అని ప్రజలకు తెలిసేందుకు ముందుగా అల్లాహ్‌ను స్తుతించి, ఆ తరువాత వాళ్ళ అభ్యంతరాన్ని ప్రస్తావించి నాలుగు సంవత్సరాల క్రితం ఇలాగే చేసిన

36. ఆలి ఇమ్రాన్ సూరా:3, ఆయత్:31.

అభ్యంతరాన్ని గుర్తుచేశారు. అప్పుడు కూడా సహాబీయులు దైవప్రవక్త(స.అ)ను ఉన్మాదిగా మరియు తీవ్రరోగం ప్రభావం వలన తెలియకుండా మాట్లాడుతున్నారు అనే అనుకుంటున్నారా?.

ఓ నా పవిత్ర సర్వాధికారి అల్లాహ్! వీళ్ళకు నీ దైవప్రవక్త(స.అ) పట్ల అసభ్యంగా ప్రవర్తించే ధైర్యం ఎలా వచ్చేసింది?, మరి ఎలా అతని ఆదేశాలకు తీవ్రంగా వ్యతిరేకించారు. ఆ హుదైబియా సంధి సమయానా మూడు సార్లు బలి ఆదేశాన్ని ఇచ్చారు అయినప్పటికీ ఎవ్వరూ అమలు చేయలేదు. అబ్దుల్లాహ్ బిన్ ఉబయ్యే జనాజా నమాజ్ చదవడానికి నిలబడినప్పుడు "ఒక కపట వర్తనుడి మృతంపై జనాజా నమాజ్ చదవకూడదు" అని వీళ్ళు దైవప్రవక్త(స.అ)కు ఇస్లాం ఆదేశాలు నేర్పిస్తున్నట్లు అతని దుస్తులను పట్టి వెనక్కి లాగారు. మరి నీవు ఖుర్ఆన్‌లో ఇలా అని ప్రకటిస్తున్నావు:

﴿وَأَنزَلْنَآ إِلَيْكَ ٱلذِّكْرَ لِتُبَيِّنَ لِلنَّاسِ مَا نُزِّلَ إِلَيْهِمْ﴾

అనువాదం: ﴿.....ఇప్పుడు ఖుర్ఆన్‌ను నీ(ప్రవక్త)పై అవతరింపజేశాము. నీవు ప్రజల ముందు వారికోసం అవతరింపజేయబడిన ఉపదేశాన్ని స్పష్టంగా వివరించటానికి﴾.[37]

﴿إِنَّآ أَنزَلْنَآ إِلَيْكَ ٱلْكِتَٰبَ بِٱلْحَقِّ لِتَحْكُمَ بَيْنَ ٱلنَّاسِ بِمَآ أَرَىٰكَ ٱللَّهُ﴾

37. అన్ నహ్ల్ సూరా:16, ఆయత్:44.

అనువాదం: ﴿ప్రవక్తా! అల్లాహ్ నీకు చూపిన ఋజుమార్గానికి అనుగుణంగా నీవు ప్రజల మధ్య తీర్పు చెయ్యటానికి మేము ఈ గ్రంథాన్ని సత్యంతో నీవద్దకు పంపాము﴾.[38]

మరి ఇలా కూడా ఆదేశించావు:

﴿كَمَآ أَرۡسَلۡنَا فِيكُمۡ رَسُولٗا مِّنكُمۡ يَتۡلُواْ عَلَيۡكُمۡ ءَايَٰتِنَا وَيُزَكِّيكُمۡ وَيُعَلِّمُكُمُ ٱلۡكِتَٰبَ وَٱلۡحِكۡمَةَ وَيُعَلِّمُكُم مَّا لَمۡ تَكُونُواْ تَعۡلَمُونَ﴾

అనువాదం: ﴿మేము మీలోనుండే ఒకరిని ప్రవక్తగా మీ మధ్యకు పంపాము. అతను మీకు మా వాక్యాలను వినిపిస్తాడు. మీ జీవితాలను తీర్చి దిద్దుతాడు. మీకు గ్రంథాన్నీ, దివ్యజ్ఞానాన్నీ బోధిస్తాడు. మీకు తెలియని ఎన్నో విషయాలు నేర్పుతాడు﴾.[39]

తమను దైవప్రవక్త(స.అ) కన్న ఎక్కువ అని అనుకుంటున్న ఆ సంఘ ప్రజల పరస్థితి నిజంగా ఆశ్చర్యకరమైనది. ఒకసారి అతని ఆజ్ఞలను నిరాకరించారు, ఇంకో సారి అతనిపై ఉన్మాద నిందను వేశారు, మరో సారి అతని ముందు అతని ప్రతిష్టతను కూడా లెక్కచేయకుండా అల్లకల్లోలం చేశారు, మరో సారి జైద్ బిన్ హారిసహ్ నాయకత్వం పై అభ్యంతరించారు, ఒకసారి జైద్ కుమారుడు ఉసామా నాయకత్వం పై అభ్యంతరం వ్యక్తం చేశారు.

38. అన్ నిసా సూరా:4, ఆయత్:105.

39. అల్ బఖరా సూరా:2, ఆయత్:151.

ఇక ఇప్పుడు కూడా పరిశోధకుల దృష్టిలో "సహాబీయులు చేసిన పనుల పట్ల ప్రశ్నించడం మరియు తమ ప్రేమాదారణ, గౌరవాన్ని అహ్లెబైత్(అ.స)ల పట్లే ప్రత్యేకిస్తామనే షియాల విశ్వాసంలో" సందేహం వుండివుంటుందా?!!.

నేనైతే నాలుగైదు ఉదాహరణాలు సంక్షిప్తంగా నమూనాగా ప్రవచించాను. లేకపోతే షియా ఉలమాలు సహాబీయులు బహిరంగంగా ఇస్లాం స్పష్ట ఆదేశాలను నిరాకరించిన ఇలాంటి ఎన్నో సంధర్భాలను నిర్దేశించారు. మరి ఆ సాక్ష్యాలు కూడా అహ్లె సున్నత్ ఉలమాలు తమ సహీ మరియు మసానీద్ పుస్తకాలలో వ్రాసిన రివాయతులను బట్టే షియాలు తమ వచనలను రుజువు చేశారు.

నేను ఆ సంధర్భాలను చదివినప్పుడల్లా కేవలం సహాబీయుల అసభ్య ప్రవర్తనకే కాదు అంతకు మించి మా ముందు సహాబీయులను ఎల్లప్పుడూ న్యాయ వాదులుగా వర్ణించే మరియు వాళ్ళపై ఎటువంటి అభ్యంతరం చేయలేము అని చెప్పే ఆ అహ్లె సున్నత్ ఉలమాలకు ఏమైపోయిందని ఆశ్చర్యపడుతూ స్మృతితప్పి అలా వుండిపోతాను. దాంతో ఒక సత్యపరిశోధకునికి రుజుమార్గానికి చేరేందుకు అడ్డుకుంటారు. అతను రెండు విరుద్ధ ఆలోచనల మధ్యలో నలిగి పోతూవుంటాడు.

ఇంతకు ముందు ఉదాహరణగా చెప్పిన సంఘటనలు కాకుండా సహాబీయుల ప్రవర్తనలు ఇంకా బాగా తెలిసేందుకు, షియాల అభిప్రాయం కూడా ఇంకా బాగా అర్ధమైయ్యేందుకు మరి కొన్ని సంఘటనలను ఉదాహరణగా ప్రవచిస్తున్నాను.

"బుఖారీ" తన పుస్తకం యొక్క నాలుగోవ భాగంలో 47 పేజీలో "బాబుస్సబ్ర్ అలల్ అజా" మరియు ఆయత్ "ఇన్నమా యువఫ్ఫిస్సాబిరూన్ అజ్రహుమ్" క్రమంలో అఅమష్ ప్రవచనను లిఖించారు: నేను షఖీఖ్‌ను ఇలా

చెబుతుండగా చూశాను: అబ్దుల్లాహ్ ప్రవచన ప్రకారంగా, ఒకసారి దైవప్రవక్త(స.అ) కొంత సొమ్మును పంచబెట్టారు అయితే అన్సార్‌లలో నుండి ఒకడు "అల్లాహ్ సాక్షిగా ఈ కార్యంలో అల్లాహ్ దృష్టిలో లేదు (అనగ అన్యాయంగా పంచుతున్నారు)" అని అన్నాడు. అందుకు నేను నీ ఈ మాటను దైవప్రవక్త(స.అ)కు వర్ణిస్తాను అని చెప్పి సహాబీయుల ముందు దైవప్రవక్త(స.అ)కు ఆ మాట చెప్పాను దానితో దైవప్రవక్త(స.అ) ముఖము రంగు మరిపోయింది, వారి ముఖం పై కోపాన్ని చూసి నేను ఆ మాటను చెప్పకుండా వుంటే బాగుండేదనిపించింది. ఆ తరువాత దైవప్రవక్త(స.అ) ఇలా అన్నారు: "మూసా(అ.స)ని ఇంతకన్న ఎక్కువ ఇబ్బంది పెట్టారు అయిన సరే అతను కూడా ఒర్పుగా ఉండేవారు".

అలాగే "సహీ బుఖారీ"లో "కితాబుల్ అదబ్"లో "బాబుత్తబస్సుమ్ వజ్జహ్కా"లో "అనస్ బిన్ మాలిక్" ప్రస్తావనను లిఖించారు: నేను దైవప్రవక్త(స.అ)తో కలిసి వెళ్తున్నాను. దైవప్రవక్త(స.అ) నజ్రాని దుప్పటి కప్పుకుని ఉన్నారు ఇంతలో ఒక ఆరాబీ[40] వచ్చి ఆ కప్పు బట్టను చాలా గట్టిగా లాగాడు దానితో దైవప్రవక్త(స.అ) భుజంపై ఉన్న దుస్తువు తొలిగి శరీరంపై ఆ దుప్పటి అంచు గుర్తు పడిపోయింది ఆ తరువాత "ఓ ముహమ్మద్(స.అ) నీవద్ద ఉన్న అల్లాహ్ ధనము నుండి నాకు కూడ ఇవ్వు" అని అడగగా దైవప్రవక్త(స.అ) వాడి వైపు తిరిగి చూసి, చిరునవ్వు నవ్వుతూ కానుక ఇవ్వమని ఆదేశించారు.

అలాగే మరల "బుఖారీ", "హ్జ్రత్ ఆయేషా" కథనాన్ని ఇలా ప్రవచించారు: దైవప్రవక్త(స.అ) సొంతంగా ఒక వస్తువుని తయారు చేసి ప్రజలకు దానిని ఉపయోగించేందుకు అనుమతిని ఇచ్చారు కాని కొందరు దాని ఉపయోగంపై అసహ్యం వ్యక్తం చేశారు. అలా అని తెలుసుకున్న దైవప్రవక్త(స.అ) ఒక ఉపన్యాసం

40. ఎడారి మనిషి.

ఇస్తూ అందులో అల్లాహ్ స్తుతి అనంతరం ప్రజలకు ఏమైయ్యింది నేను తయారు చేసిన దానిని అసహ్యించుకుంటున్నారు, అల్లాహ్ సాక్షిగా నాకు అల్లాహ్ గురించి మీ కన్న ఎక్కువ తెలుసు మరియు అల్లాహ్ పట్ల భయభీతులు కూడా ఎక్కువే, అని అన్నారు.

ఈ రివాయాతులను ఎవరైనా సరే కొంచెం సూక్ష్మ దృష్టితో పరిశీలిస్తే సహాబీయులు తమను దైవప్రవక్త(స.అ) కన్న ఎక్కువ అని అనుకునే వారు, అని తెలుస్తుంది. వాళ్ళ విశ్వాసం ప్రకారం దైవప్రవక్త(స.అ) తప్పుచేసే వారు వాళ్ళు సరిదిద్దే వారు. ఆ విశ్వాసమే చరిత్ర కారులను సహాబీయుల ప్రతీ పని సరైనది అది దైవప్రవక్త(స.అ)కు వ్యతిరేకమైనదైన సరే వ్యతిరేకమైనది కాకపోయిన సరే, అని అనుకునేటట్లు తయారు చేసింది. అంతేకాదు చరిత్రకారులలో కొందరు సహాబీయులను జ్ఞానం మరియు ధర్మనిష్టతలో కూడా దైవప్రవక్త(స.అ) కన్న మించిన వారిలా ప్రదర్శించారు. ఉదాహరణకి బద్ర్ యుద్ధంలో బందించబడ్డ వాళ్ళ పట్ల దైవప్రవక్త(స.అ) తీర్పు తప్పుగా మరియు ఉమర్ తీర్పును సరైనదిగా నిశ్చయించబడింది. "ఒకవేళ నేను ఏదైన ఆపదలో పడితే దాని నుండి ఇబ్నె ఖత్తాబ్ తప్ప వేరే వారు రక్షించలేరు" అనే దైవప్రవక్త(స.అ) నుండి తప్పుడు రివాయత్‌ను కూడా సృష్టించేశారు. అంటే వాళ్ళ ఉద్దేశంలో దైవప్రవక్త(స.అ) ఇలా అంటున్నారన్న మాట: "لولا عمر لهلک النبی(ص) (అనువాదం: ఉమరే లేకుంటే దైవప్రవక్త(స.అ) పని ఎప్పుడో అయిపోయివుండేది)". మాజాల్లాహ్ (అల్లాహ్ క్షేమించుగాక). దీని కన్న దుష్ట నమ్మకం వేరేదేమైనా వుందా!? ఇలాంటి నమ్మకాల నుండి అల్లాహ్ రక్షించాలి. నేను నా ఆత్మ సాక్షిగా చేబుతున్నాను ఇలాంటి నమ్మకం కలిగి ఉన్న వాడు, ఇస్లాం నుండి రెండు దిక్కుల మధ్యగల దూరాన్ని కలిగివున్నటువంటివాడు. వాళ్ళకు తమ బుద్ధిని సరిచేసుకోవలసిన

అవసరం ఎంతైనా వుంది లేదా సైతానును తమ మనసు నుండి దూరం చేసుకోవాలి. అల్లాహ్ ప్రకటన:

﴿أَفَرَءَيْتَ مَنِ ٱتَّخَذَ إِلَـٰهَهُۥ هَوَىٰهُ وَأَضَلَّهُ ٱللَّهُ عَلَىٰ عِلْمٍ وَخَتَمَ عَلَىٰ سَمْعِهِۦ وَقَلْبِهِۦ وَجَعَلَ عَلَىٰ بَصَرِهِۦ غِشَـٰوَةً فَمَن يَهْدِيهِ مِنۢ بَعْدِ ٱللَّهِ ۚ أَفَلَا تَذَكَّرُونَ﴾

అనువాదం:﴿తన మనోవాంఛలను తన దేవుడుగా చేసుకున్న వ్యక్తి స్థితిని గురించి కూడా నీవు ఎప్పుడైనా ఆలోచించావా? జ్ఞానం ఉన్నప్పటికీ, అతనిని అల్లాహ్ మార్గభ్రష్టత్వంలోకి విసిరివేశాడు, అతని హృదయం మీదా, చెవులమీదా ముద్రవేశాడు, అతని కళ్ళకు తెరవేశాడు. ఇక అల్లాహ్ తప్ప అతనికి మార్గం చూపేవాడెవడున్నాడు? మీరు గుణపాఠన్ని నేర్చుకోరా?﴾[41] .

నా ఆత్మ సాక్షిగా దైవప్రవక్త(స.అ) తమ కోరికల మేరకు రుజుమార్గాన్ని విడిచి అల్లాహ్ ఇష్టానికి వ్యతిరేకంగా సోమ్మును పంచబెడుతున్నారని అనుకుంటున్నవాళ్ళూ, లేదా మేము దైవప్రవక్త(స.అ) కన్న ఎక్కువ జ్ఞానం మరియు ధర్మనిష్ట కలిగినవారమని అతను(స.అ) అమలు చేసే వాటిని అమలు చేయని వాళ్ళూ, అస్సల గౌరవానికి అర్హులు కారు. అలాంటి వారిని దైవదూతల స్థానంలో ఎలా ఉహించగలము చెప్పండి!. కేవలం “దైవప్రవక్త(స.అ) సహాబీయులు” అనే ఒక్క కారణంపై దైవప్రవక్త(స.అ) తరువాత సృష్టిలో ఉన్నవారందరిలో ఉత్తములు అని నిశ్చయించి వాళ్ళ మార్గంపై నడవమని కోరడం ఎంతవరకు సమంజసం?. ఇది అహ్లె సున్నత్ తీరులో ఒక పెద్ద వైరుధ్యం మరియు భిన్నత్వం. దైవప్రవక్త(స.అ) మరియు వారి సంతానంపై దరూద్ చదివినప్పుడు సహాబీయులకు కూడా జత చేస్తారు. అల్లాహ్‌కు దైవప్రవక్త(స.అ) మరియు వారి సంతానం యొక్క యోగ్యత

41. అల్ జాసియా సూరా:45, ఆయత్:23.

తెలుసు, వాళ్ళకు కూడా దైవప్రవక్త(స.అ) మరియు వారి సంతానం యోగ్యత తెలియాలని అల్లాహ్ వాళ్ళకు దైవప్రవక్త(స.అ) మరియు వారి సంతానంపై దురూద్ చదవమని ఆదేశించాడు. అలాంటి సమయంలో సహీబీయులను తీసుకొచ్చి అల్లాహ్ తరపు నుండి సర్వలోకాలలో ఉత్తములుగా నిశ్చయించ బడ్డ దైవప్రవక్త(స.అ) మరియు వారి సంతానంతో సమానులుగా చేసే హక్కు మనకెక్కడుంది! చెప్పండి.

ఇక మీరు నాకొక రిజల్ట్ తీసి చెప్పేందుకు అనుమతినివ్వండి, అమవీ మరియు అబ్బాసీ అధికారులు, అహ్లెబైత్(అ.స)లతో శత్రుత్వం చేసి, వాళ్ళను జన్మభూమి నుండి బహిష్కరించి కష్టాల పాలు చేశారు. అహ్లెబైత్(అ.స) మరియు వారిని ఇష్టపడే వారిని సర్వసంహారం చేసినా సరే అహ్లెబైత్(అ.స)ల ప్రతిష్ఠత తగ్గలేదు. అల్లాహ్ వారిపై దురూద్ పంపకుండా చేసిన ఏ ఒక్క ముస్లిము నమాజు కూడా స్వీకరించదు. అలాగైతే తమ శత్రుత్వం మరియు విరుద్ధానికి ఏ కారణం ఉచితంగా ఉంటుంది అని ఆలోచించి ప్రజలకు సహాబీయులు మరియు అహ్లెబైత్(అ.స)లు ఇద్దరూ ఒకేలాంటి వారు అని మోసగించడానికి సహాబీయులను అహ్లెబైత్(అ.స)లతో కలిపేసారు. అమవీ మరియు అబ్బాసీయుల, పెద్దలు సహాబీయులందరు మరియు ముఖ్యంగా ఖిలాఫత్ పదవి పొందు సహాబీయుల గొప్పతనంలో నకిలీ రివాయతులు తయారు చేసేందుకు కొంతమంది సహాబీయులకు మరియు తాబెయీన్[42]లలో బలహీన రచయితలను కొనేసుకున్నారు. మరి అదే విషయం వాళ్ళు పదవి పొందడానికి కారణం కూడా అయ్యింది, అనే విషయం తెలిసిందే. తమ అధికారంలో ఉన్న హితులను క్షుణ్ణంగా పరిశీలించడంలో ప్రముఖులైన వారు, చిన్న అనుమానం కలిగిన వాళ్ళను పదవి నుంచి తొలగించే ఉమర్ ఇబ్నె ఖత్తాబ్ లాంటి మనిషి, మూఆవియాతో చాలా

42. దైవప్రవక్త(స.అ) దర్శనం కాకుండా కేవలం సహాబీయులనే దర్శించుకునే అవకాశం కలిగినవారు.

సున్నితంగా వుండేవారు. ఎటువంటి పరిశీలన చేసేవారు కాదు, అని చరిత్ర సాక్ష్యం ఇస్తుంది. అందుకే అతను అబూబక్ర్ మరియు ఉమర్‌ల జీవితకాలంలో అలాగే తమ పదవిపై కొనసాగాడు. మరి అతనిపై అభ్యంతరించేవాడే పుట్టలేదు. చివరికి అతని పట్ల అయిష్టతను కూడా వ్యక్తం చేయలేదు. ముఆవియాపై ఎన్నో ఫిర్యాదులు చేశారు కాని ఉమర్ ఒక చెవితో విని మరో చెవితో వదిలేసేవారు. దైవప్రవక్త(స.అ) మగవారిపై హరామ్‌గా నిశ్చయించిన బంగారం మరియు పట్టు వస్త్రాలు ముఆవియా ధరిస్తాడు, అని ఉమర్‌కు చెప్పగా అతనిని వదిలేయండి అతను అరబ్‌లో కిస్రా(రాజు) లాంటివాడు అని ఉమర్ జవాబిచ్చే వారు.

ముఆవియా అలాగే ఇరవై సంవత్సరాలు అధికారం కొనసాగించాడు. ఎవ్వరూ అతనిపై అభ్యంతరం గాని లేదా అతనిని పదవి నుంచి తొలగించడం గాని చేయలేదు. అంతే కాకుండా ఉస్మాన్ చేతిలో ప్రభుత్వం వచ్చిన తరువాత అతను ఇంకా కొన్ని ప్రదేశాలను తమ ఆధినంలో తీసుకున్నాడు. అలా ముఆవియాహ్ కు ఇస్లాం సంపదలను స్వాధీనం చేసుకొని అరబ్ యొక్క దుర్మార్గులతో ఒక సైన్యం తయారు చేసి ఉమ్మత్ యొక్క నాయకుడికి వ్యతిరేకంగా విప్లవం సంభవించి అధికారబలంతో ముస్లిములపై అధికారం చేయడానికి మరి అలాగే దౌర్జన్యంతో త్రాగుబోతైన తన కుమారుని కోసం బైఅత్ తీసుకోవడం పై వాళ్ళను సిద్ధం చేసే అవకాశం దొరికింది.

ఇది కష్టాలతో నిండి వున్న ఇంకో కథనం, ఇప్పుడు దాని వివరణ సమయం కాదు. ఖిలాఫత్ పదవి ఆక్రమించుకొని నేరుగా బనీ ఉమయ్యాహ్ ప్రభుత్వానికి దారి సుగమనం చేసిన, ఖురైషీయుల ఇష్టం ప్రకారం నుబువ్వత్[43] మరియు

43. దైవదౌత్యం.

ఖిలాఫత్[44] బనీ హాషిం[45]లకే చెందడం సహించనటువంటి ఆ సహాబీయుల స్వార్ధ పరిమాణము తెలియ పరుచుటయే నా ఉద్దేశం.[46]

అమవీయులు ప్రభుత్వంపై రావడానికి కారకులైన వారికి కృతజ్ఞత తెలపుకోవడం అమవీ ప్రభుత్వం యొక్క బాధ్యతే కాదు వాళ్ళ కర్తవ్యం కూడాను. వాళ్ళ కనీస కృతజ్ఞత ఎమిటంటే ఆంతర్య విక్రయికులైన రచయితలను సృష్టించి వారిచే తమ పెద్దల గొప్పతనాన్ని వర్ణిస్తూ కొన్ని నకిలీ రివాయతులు తయారు చేయించి వాటిని కొన్ని బాటసారుల సమూహాలతో పాటు పట్టణాలకు పంపించి వాళ్ళ శ్రేష్ఠత్వాన్ని, ఉన్నత్వాన్ని ఆ నకిలీ రివాయతుల సహాయంతో అహ్లెబైత్(అ.స)ల కన్న ప్రముఖులు చేయడం. నిజానికి అల్లాహ్ సాక్షిగా ఒకవేళ మత, తర్క, వివేకమైన రుజువుల వెలుగులో చూసినట్లైతే ఈ శ్రేష్ఠతకు బుద్ధి హీనులకు మరియు దేనిని పడితే దాన్ని విశ్వాసించేవారు తప్ప ఇంకెవరి దృష్టిలో విలువ లేదు.

ఈ నకిలీ రివాయతుల వలనే అన్ని చోట్లలో ఉమర్ యొక్క ధర్మం మారుమోగింది. దాని వల్లే కొందరు "ఉమర్ ధర్మాన్ని పాలిస్తూనే ఈ లోకాన్ని విడిచారు" అన్నారు. కొందరైతే "న్యాయధర్మాలు చావకూడదని ఉమర్‌ను సమాధిలో నిలబెట్టి పూడ్చారు" అని కూడా వెల్లడించారు.

ఉమర్ న్యాయధర్మాల గురించి ఎవరికి ఏదనిపిస్తే అది చేప్పనివ్వండి ఆపేవారు లేరు. కాని సత్య చరిత్ర ప్రస్తావన మాత్రం ఇదే; హిజ్రీ యొక్క 20వ ఏట ఉమర్ ప్రజల్లో మాన్యములను నియమించినపుడు దైవప్రవక్త(స.అ) తీరును

44. ఉత్తరాధికారం

45. హాషిం వంశీకులు.

46. ఖిలాఫత్ వ ములుకియ్యతె మౌదూదీ, యౌముల్ ఇస్లాం అహ్మద్ అమీన్.

ఆచరించనూ లేదు మరి దానిపై కట్టుబడీ కూడా ఉండ లేదు. దైవప్రవక్త(స.అ) ముస్లిములందరిని మాన్యముల విషయంలో ఎటువంటి భేదం లేకుండా సమానంగా నిశ్చయించారు. ఇదే తీరును అబూబక్ర్ తమ ఖిలాఫత్ పదవీ కాలంలో కూడా అమలు చేశారు. కాని ఉమర్ ఒక కొత్త పద్ధతిని అమలులోకి తీసుకొచ్చారు. ముందుగా ఇస్లాం స్వీకరించిన వారిని తరువాత ఇస్లాం స్వీకరించిన వారిపై, ఖురైషీ[47] ముహాజిరీన్లను వేరే ముహాజిరీన్లపై, మామూలు ముహాజిరీన్లను అన్సారులందరిపై, అరేబీయులందరిని అజమీయులపై, యజమానులను బానిసలపై, "ముజిర్" వంశీకులను "రబీఅహ్" వంశీకులపై శ్రేష్ఠతని ఇచ్చారు. "ముజిర్" వంశీకులకు మూడొందలు మరియు "రబీఅహ్" వంశీకులకు రెండొందలు నిశ్చయించారు. మరి అలాగే "ఔస్" వంశీకులను "ఖజ్రజ్" వంశీకులపై ఉన్నతను ఇచ్చారు.[48]

**ఈ బేధమే ధర్మమా? వివేకులే న్యాయం చెప్పాలి.**

ఆ తరువాత ఆ అమ్ముడుబడ్డ రావియులతోనే ఉమర్ ఇబ్నె ఖత్తాబ్ జ్ఞానం మరియు తెలివి యొక్క లెక్కలేనివన్ని సంఘటనలు వినవచ్చు. చివరికి అతనిని సహాబీయులందరిలో జ్ఞానులుగా కూడా నిశ్చయించేశారు. చాలా సంధర్భాలలో "అతని మరియు దైవప్రవక్త(స.అ) మధ్య అభిప్రాయభేదం ఏర్పడినప్పుడు అల్లాహ్ వారిని సమర్థిస్తూ పైనుండి ఆయతులు పంపేవాడు" అనే నకిలీ రివాయత్‌లు కూడా తయారు చేసేశారు. నిజం చెప్పాలంటే నిజచరిత్ర ప్రకారం వారు ఖుర్ఆన్ అవతరించిన తరువాత కూడా దానిని అనుసరించలేదు. ఉదా: ఉమర్ ఖిలాఫత్

47. ఖురైష్ వంశానికి చెదినవారు.

48. తారీఖె యాఖూబీ, భాగం 2, పేజీ106. ఫుతూహుల్ బుల్దాన్, పేజీ 437.

కాలంలో ఎవరో అపరిశుద్ధంగా[49] ఉన్నప్పుడు నీళ్ళు దొరక్కపోతే ఏమి చేయాలి? అని అతనితో ప్రశ్నించగా "నమాజ్ చదవకండీ" అని జవాబిచ్చారు. అప్పుడు అమ్మార్ ఇబ్నె యాసిర్‌కు అతని కోసం తయమ్ముమ్ నిబంధనను గుర్తుచేయవలసిన అవసరం వచ్చింది. అయినా ఉమర్‌కు తృప్తి కలగక ఇలా అన్నారు: "మేము మనిషి ఎంత బరువు మోయగలడో అంత బరువునే వాడిపై వేస్తాము".[50]

ఇక్కడ ప్రశ్నేమిటంటే ఖుర్‌ఆన్‌లో ఉన్న "తయమ్ముమ్" ఆదేశం మరియు దైవప్రవక్త(స.అ) వుజూ బోధించినట్లే దీనిని కూడా బోధించారు మరి దానిపై ఉమర్ జ్ఞానం ఏమైపోయినట్లు. అలాగే స్వయంగా ఉమర్ కూడా కొన్ని సంధర్భాలలో తమ అజ్ఞానాన్ని చాటిచేప్పారు. చివరికి ఇలా కూడా అన్నారు: "ఇంట్లో కూర్చోని ఉన్న ఆడవాళ్ళకు కూడా ఉమర్ కన్న ఎక్కువ తెలుసు" . మరి అలాగే "ఒక వేళ అలీయే లేకుంటే నేను ఎప్పుడో చచ్చేవాడిని" అనే పదాన్ని క్రమంగా ఎన్నో సార్లు చేప్పారు. అతనికి చివరి నిమిషం వరకు (ఇస్లాంలో) "కలాలహ్" యొక్క నిర్బంధము గురించి తెలియలేదు అందుకే జీవితాంతం దాని పట్ల వివిధ తీర్పులు ఇస్తూనే ఉన్నారు. వీటన్నింటి పై చరిత్రే సాక్ష్యం. అయితే ఆ సమయంలో వారి జ్ఞానం ఏమైపోయినట్లో!!!.

ఆ తరువాత ఉమర్ యొక్క ధైర్యసాహసాల కథలు కూడా చాలా వినిపిస్తాయి. ఉమర్ ఇస్లాం స్వీకరణ తరువాత ఖురైషీయులు భయపడిపోయారనీ, ముస్లిముల బలం రెట్టిప్పెయ్యిందనీ, కూడా అనడం జరిగింది. అంతకు మించిన విషయం ఏమిటంటే ఉమర్ ఇబ్నె ఖత్తాబ్ వల్ల

49. జనాబత్.

50. సహీ బుఖారీ, భాగం 1, పేజీ 52.

ఇస్లాంకు గౌరవం దక్కిందనీ, మరియు ఉమర్ ఇస్లాం స్వీకరించనంత వరకు దైవప్రవక్త(స.అ) బహిరంగంగా ఇస్లాం ప్రచారం చేసేందుకు ధైర్యం చేయలేదు, అని నమ్మడం. కాని నిజమైన చరిత్ర వీటిలో ఏ విషయాన్ని వివరించదు. అలాగే చరిత్రలో బద్ర్, ఒహద్, ఖందఖ్ లాంటి యుద్ధాలలో ఉమర్ ఫలానా ప్రముఖ లేదా మామూలు వ్యక్తితో యుద్ధం చేసి, వాడిని చంపారు అనే ప్రస్తావనగాని పేరుగాని లేదు. దానికి విరుద్దంగా చరిత్రలో, ఒహద్ యుద్ధంలో ఆ తరువాత హునైన్ యుద్ధంలో (యుద్ధ భూమిని వదిలి) పారిపోయారు అనే ప్రస్తావనలు ఉన్నాయి. దైవప్రవక్త(స.అ) వారిని ఖైబర్ యుద్ధంలో గెలవడానికై పంపితే ఓడి వచ్చారు. హద్దేమిటంటే వారు పాల్గొన్న ప్రతీ యుద్ధంలో ఎవరో ఒకరి క్రిందే ఉన్నారు కాని వారు ఏ సైన్యానికి నాయకుడిగా నియమించ బడలేదు. దైవప్రవక్త(స.అ) చివరి రోజుల్లో వారిని ఉసామా బిన్ జైద్ లాంటి యువకుని ఆధిపత్యంలో ఉంచారు. ఇక ఈ కల్పిత సాహస సంఘటనలకు విలువేముంది.

ధైర్యసాహసాల మాదిరిగానే ఉమర్ ఇబ్నె ఖత్తాబ్ యొక్క ధర్మనిష్ట, అల్లాహ్ యొక్క భయభీతితో రోదన సంఘటనలు కూడా వినవచ్చు. ఉమర్, ఇరాకులో కంచరగాడిద కాలు జారి పడిపోతే ప్రళయం నాడు అల్లాహ్ ముందు ఎందుకు మార్గాములను సరిచేయించలేదు అని జవాబు ఇవ్వాల్సి వస్తుందేమో, అని భయపడుతూ వుండేవారట.

కాని నిజచరిత్ర ప్రవచన ప్రకారం అతను చాలా క్రూర స్వభావం, కఠోర పద్ధతి గల మనిషి. అతనికి ఎటువంటి భయం ఉండేది కాదు చివరికి ఎవరైన ఏదైన ఆయత్ గురించి అడిగినా కూడా వాడిని రక్తం వచ్చేటట్లు బాదేవారు. వారి భయం మరియు క్రూరత్వం చూసి చాలా గర్భవతుల గర్భాలు పడిపోయేవి.

అతని ఈ భయభీతులు దైవప్రవక్త(స.అ) మరణించినప్పుడు చేతిలో ఖడ్గం పట్టి "దైవప్రవక్త(స.అ) మరణించారు అని అంటున్న మరియు ప్రమాణాలు చేసి దైవప్రవక్త(స.అ) మరణించలేదు వారు హజ్రత్ మూసా(అ.స) వలే అల్లాహ్ ప్రార్ధన కోసం వెళ్ళారు, ఒకవేళ ఎవరైనా వారి మరణం పేరు ఎత్తినా వారి కంఠం కోసేయబడుతుంది" అని బెదిరించిన సమయంలో ఏమైయ్యాయి?[51].

అల్లాహ్ పట్ల అతని ఈ భయభీతులు దైవప్రవక్త(స.అ) కుమార్తె ఇంటి బయట నిలబడి "బయటికి వచ్చి బైఅత్ చేయకపోతే ఇంటిని నిప్పంటించేస్తాము" అని అన్నప్పుడు ఎందుకు కలగలేదు?.[52] "ఈ ఇంట్లో దైవప్రవక్త(స.అ) కుమార్తే ఉంది" అని చెప్పిన తరువాత కూడా ఏ మాత్రం ఆలోచించకుండా "ఎవరైన ఉండనివ్వండి" అని అన్నారు.

ఆ తరువాత అల్లాహ్ గ్రంథం మరియు దైవప్రవక్త(స.అ) సున్నత్‌కు వ్యతిరేకిస్తూ ధైర్యంగా తమ ఖిలాఫత్ కాలంలో ఆ రెండింటికి వ్యతిరేకంగా లెక్కలేనివన్ని తీర్పులు ఇచ్చారు.[53]

అయితే ఈ సంధర్భాలలో ఆ ధర్మనిష్ఠ మరియు అల్లాహ్ భయభీతులు ఏమైనట్లు?. నా ప్రస్తావన చాలా పొడుగవ్వకూడదని నేను ఒక ప్రముఖ సహాబీని ఉదాహరణగా ముందు ఉంచాను అలా కాదని సహాబీయులందరి వివరాలు వివరణగా ప్రస్తావిస్తే ఎన్నో పుస్తకాలు తయారైతాయి. నేను ముందే చెప్పేశాను ఇవన్ని కేవలం ఉదాహరణ ఉద్దేశమే గాని కేవలం ఇవే అని చేప్పాలనే ఉద్దేశం కాదు. నా ఈ సంక్షిప్త ప్రస్తావనతో సహాబీయుల స్వార్థపరత్వం మరియు అహ్లె

51. తారీఖె తబరీ, తారీఖె ఇబ్నె అసీర్.

52. అల్ ఇమామతు వస్సియాసహ్.

53. అన్నస్ వల్ ఇజ్తిహాద్.

సున్నత్‌ల రెండు వ్యతిరేకమైన మరియు విభిన్న విషయాలను నమ్మడం తెలిస్తుంది. వాళ్ళు ఒక వైపు ప్రజల్ని సహాబియులపై సందేహించడానికి నిరాకరిస్తారు మరో వైపు వారే సందేహం కలిగించేటటువంటి సంఘటనలు ప్రవచిస్తారు. అహ్లెసున్నత్‌ల ఉలమాలు సహాబీయుల ప్రతిష్ఠ మరియు వారి ధర్మం దెబ్బతినకుండా ఉండేదుకు ఆ సంఘటనలు ప్రస్తావించకుండా ఉంటే బాగుండేది. ఇలాంటి రివాయతులు వ్రాయకుండా ఉంటే మేము కూడా నిస్సందేహులై ఉండేవాళ్ళము.

నాకు నజఫ్‌లో “అల్ ఇమాముస్సాదిఖ్ వల్ మజాహిబుల్ అర్బఅ” అను పుస్తక రచయిత జనాబ్ అసద్ హైదర్‌తో కలిసిన సంధర్భం గుర్తుకొస్తుంది. మేము షియా సున్నీల టాపిక్‌పై మాట్లాడుకుంటున్నప్పుడు అతను తన తండ్రి గారి ఈ సంఘటనను వివరించారు; యాభై ఏళ్ళ క్రిందట వారు హజ్జ్ సమయంలో ఒక ట్యూనిస్ ఆలిమ్‌తో కలిశారు. హజ్రత్ అలీ(అ.స) గారి ఇమామత్[54]పై సంభాషణ జరుగుతుండగా ట్యూనిస్ పండితుడు నా తండ్రి ఇమామత్ మరియు ఖిలాఫత్‌పై ఇచ్చే సాక్ష్యాలను చాలా దీర్ఘంగా వింటున్నాడు. అలా నాలుగైదు సాక్ష్యాల తరువాత మీ వద్ద ఇంకా ఏమైన సాక్ష్యాలున్నాయా? అని ఆ ట్యూనిస్ ఆలిమ్ అడిగాడు. దానికి అతను లేవు అని సమాధానమిచ్చారు. ఆ తరవాత ఆ ట్యూనిస్ ఆలిమ్ ఒక మాల తీసుకొని లెక్కపెట్టడం మొదలు పెట్టండి అని చెప్పి హజ్రత్ అలీ(అ.స) గారి ఇమామత్ పై నా తండ్రి గారికి కూడా తెలియనటువంటి వంద సాక్ష్యాలను ప్రవచించాడు. ఆ తరువాత సయ్యద్ హైదర్ ఇలా అన్నారు: “ఒక వేళ అహ్లెసున్నత్‌లు తమ పుస్తకాలను చదివినట్లైతే మేము ఏదైతే

54. పౌరోహిత్యము.

చెబుతామో వాళ్ళు కూడా అదే చెప్పేవారు. మరి ఇప్పటి వరకు అన్ని విరోధాలు అంతం అయ్యివుండేవి"

నా ఆత్మసాక్షిగా చెబుతున్నాను ఒకవేళ మనిషి తమ స్వమతపక్షపాత అంధాకారాన్ని మరియు గర్వాన్ని ప్రక్కన పెట్టి సరైన మరియు స్పష్టమైన సాక్ష్యాలను అనుసరించడం మొదలు పెడితే అసద్ హైదర్ గారి మాటే నిజమైనది, దాని నుండి ఏ ఒక్కరు పారిపోలేరు.

రచన: డాక్టర్ సమావీ తీజానీ

అనువాదం: జహీర్ అబ్బాస్